
బీజాపూర్- కర్నూలు క్లస్టర్ విద్యార్థుల మధ్య పోటీ

హోరాహోరీ...

నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రాంతీయ స్థాయి ఖోఖో పోటీలు ఆదివారం హోరాహోరీగా జరిగాయి. ఆరు క్లస్టర్ల నుంచి 54 నవోదయ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. సోమవారం ఫైనల్ పోటీలు జరుగుతాయి. - **న్యూస్‌టుడే, నిజాంసాగర్**

ఈనాడు నిజామాబాద్

సోమవారం 28 ఆగస్టు 2017 | 16 పేజీలు

సాదా.. సీదాగా లేవు..!

వందశాతం ఆన్‌లైన్ పూర్తయిన మండలాలు: సిరికొండ, మాక్లూర్, కమ్మర్‌పల్లి, వర్ని, డిచ్‌పల్లి, ధర్పల్లి, రెంజల్, ఏర్గట్ల, ఆర్మూర్, ఎడపల్లి, నిజామాబాద్ రూరల్

- పాతిక శాతం లోపు దరఖాస్తులే పక్కా
- మిగతావన్నీ తిరస్కారం
- 99.92 శాతం ఆన్‌లైన్ పూర్తయిన సాదాబైనామాలు

న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

వ్యవసాయమే ఉపాధిగా బతుకుతున్న బడుగుల్లో అత్యధిక మంది నిరక్షరాస్యులే. సాగు చేసేందుకు అవసరమయ్యే భూమి క్రయవిక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు, పట్టాలు, పహాణీలు కూడా తెలియని వారు చాలామంది ఉన్నారు. అది ప్రైవేటు భూమినా? అసైన్‌మెంట్ పట్టానా? ఇనాంభూములా? శిఖం భూములా అని తెలియకుండా అమాయక రైతులు కేవలం నోటిమాట.. చేతిరాతతో ఒకరివద్ద నుంచి మరొకరు భూములు కొన్నారు. అయితే ఇందులో వివాదాస్పద భూములు మినహా మిగతావన్నింటికి ఆధారాలుంటే ప్రభుత్వ గుర్తింపుతో పట్టాలిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. గతంలో ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న దివంగత ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని (మిగతా 7లో)


సాగు భూములు

మొత్తం దరఖాస్తులు	పరిశీలనకు వచ్చిన సర్వే నంబర్లతో దరఖాస్తులు	ప్రాథమిక స్థాయిలో తిరస్కరించినవి	విచారణ తర్వాత మొత్తం తిరస్కరించినవి	అధికారులు విచారణ చేసినవి	ప్రొసీడింగ్ కాపీలు సిద్ధమైనవి
63,125	79,645	4,914	63,345	16,238	16,039


ఎస్సారెస్పీ వెనుక జలాల కారణంగా నీట మునిగిన స్తంభాలు

- నందిపేట వైపు మొదలుకాని భూసేకరణ ప్రక్రియ
- కాళేశ్వరం జలాల రివర్స్ పంపింగు పనులు పూర్తయితే వంతెన నిర్మాణానికి అడ్డంకులు

సమన్వయ లోపం...

పనులు అస్తవ్యస్తం...

ఈనాడు, నిజామాబాద్, న్యూస్‌టుడే, నందిపేట

నిర్మల్- నిజామాబాద్ జిల్లాలను అనుసంధానం చేస్తూ గోదావరిలో నిర్మించ తలపెట్టిన వంతెన నిర్మాణ పనులు బాలారిష్టాలను అధిగమించక పోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. పనులు నిర్వహించేందుకు ఒప్పందం కుదుర్చుకున్న ఆరు నెలల తరువాత గుత్తేదారు పనులు చేపట్టారు. మూడు నెలల అనంతరం నదిలోకి వరద నీరు చేరడంతో పనులు అర్ధంతరంగా ఆపాల్సి వచ్చింది. ఈ ఏడాది నదిలో నీటి మట్టం తగ్గిపోగానే మార్చి నెలాఖరు నుంచి పనులు పునః ప్రారంభమయ్యాయి. అనంతరం జులై ఒకటిన బాబ్లీ నుంచి నీటి విడుదల చేయడంతో నదిలో ప్రవాహం మొదలై పనులకు అడ్డంకులు కలగడంతో నదిలో మట్టికట్టల (ర్యాంపులు) నిర్మాణ పనులు కొనసాగించారు. ఆగస్టు 18వరకూ పనులు నిరాటంకంగా సాగడంతో 12 స్తంభాల నిర్మాణం 80 శాతం మేర పూర్తి చేశారు. 19 నుంచి నదిలో వరద నీరు రావడంతో స్తంభాలు నీటి మునిగి పనులు అర్ధంతరంగా (మిగతా 7లో)

పని పేరు: ఉమ్మెడ- లోకేశ్వరం వంతెన

ఎక్కడ: గోదావరి నదిపై

స్వరూపం: నదిలో 40 మీటర్ల దూరానికి ఒకటి చొప్పున 10 సిమెంటు స్తంభాలు

నది ఒడ్డున రెండు వైపులా ఒక్కొక్కటి చొప్పున రెండు స్తంభాలు

ఎడమ వైపు ఒడ్డున వంతెన నుంచి లోకేశ్వరం వరకు 9 కి.మీ. పొడవైన 30 అడుగుల వెడల్పుతో రహదారి

కుడి వైపు ఒడ్డున వంతెన నుంచి నందిపేట వరకు 11 కి.మీ. పొడవైన 30 అడుగుల వెడల్పుతో రహదారి

అంచనా వ్యయం: రూ.110 కోట్లు

టెండర్లు పిలిచింది: రూ.90 కోట్లు

పనులు పూర్తి కావాల్సింది: 2017 ఆగస్టు 31

ఇప్పటి వరకు పనుల్లో పురోగతి: నదిలో స్తంభాల నిర్మాణం 80 శాతం మేర పూర్తి

నదికి ఎడమ వైపు 6 కి.మీ. మేర రహదారి నిర్మాణం పూర్తి. 3 కి.మీ. మేర మొరం, కంకర వేసి చదును చేసి రహదారి వేశారు

కుడి వైపు రహదారి నిర్మాణానికి వీలుగా ఇప్పటి వరకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయలేదు.

సులభం... వేగవంతం...

- నగర, పురపాలికల్లో సిటిజన్ బడ్డీ యాప్
- క్షేత్రస్థాయిలో అమలు
- అరచేతిలో సమస్త సేవలు పొందే వీలు
- ఉభయ జిల్లాల వాసులకు ఉపయోగం

న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

ఉభయ జిల్లాల్లో నగర, పురపాలికల్లో 5.5 లక్షల జనాభా నివసిస్తోంది. ఇక్కడ సామాన్య ప్రజానీకం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. బల్దియాలకు వచ్చిన ప్రజలకు సరైన సేవలందించడంలో యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండక సేవలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పాలకులు, అధికారులకు మధ్య సమన్వయ కొరవడుతోంది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లోని వార్డుల్లో సమస్యలు తిష్టవేశాయి. ఫిర్యాదు చేసిన ప్రతీసారి అపుడు ఇపుడంటూ కాలయాపన చేయడం పరిపాటిగా మారింది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని సేవలను సులభతరంతో పాటు వేగిరం చేయాలని పురపాలక శాఖ నిర్ణయించింది. ఏయే విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు వేరుగా యాప్ ద్వారా నమోదు చేసే అవకాశాన్ని కల్పించారు.

పురపాలక సేవలను సులభతరం చేసేందుకు యంత్రాంగం నడుం బిగించింది. క్షేత్రస్థాయిలో అమలుకు కసరత్తు ప్రారంభించింది. పట్టణాల్లో సిటిజన్ బడ్డీ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఇటీవల పురపాలక శాఖ ఈ యాప్‌ను ప్రారంభించింది. దీని ద్వారా సేవలను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టనుంది. తద్వారా ఉభయ జిల్లాల్లో నిజామాబాద్ నగరపాలక సంస్థతో పాటు కామారెడ్డి, బోధన్, ఆర్మూర్ బల్దియా వాసులకు సౌలభ్యం కానుంది. అరచేతిలో చరవాణి ఉంటే చాలు ఆయా సేవలను పొందే విధంగా ఈ యాప్‌ను తీర్చిదిద్దారు.



ప్రజాప్రతినిధుల సమాచారం

నగర, పట్టణాల్లో మేయర్, ఛైర్‌పర్సన్, కార్పొరేటర్లు, కౌన్సిలర్ల సమాచారాన్ని అందుబాటులో ఉంచారు. పేర్లు, సంబంధీకుల చరవాణిల సంఖ్య తదితర అంశాలను యాప్‌లో ఏర్పాటు చేశారు.

ఆస్తిపన్ను చెల్లింపులు

ఉభయ జిల్లాల్లో ఆస్తిపన్ను లక్ష్యం సుమారు 15. కోట్ల వరకు ఉంది. ప్రతి ఏటా 80శాతం మేర లక్ష్యానికి చేరవవుతున్నారు. ఈ నేపథ్యంలో సిటిజన్ యాప్ ద్వారా పన్ను చెల్లించే విధానానికి తెరలేపారు. నిర్ణీత పన్నును ఆన్‌లైన్‌లో చెల్లించడానికి అవకాశం కల్పించారు. మొబైల్ బ్యాంకింగ్/ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించవచ్చు.

మా గురించి

స్థానిక నగర, పురపాలికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని యాప్‌లో ఏర్పాటుచేశారు. వార్డులు, జనాభా, విస్తీర్ణం, విశిష్టత తదితర అంశాలను పొందుపరిచారు. తద్వారా యాప్‌ను తెరవగానే నగర, పట్టణాలకు సంబంధించిన ఆయా అంశాలను తెలుసుకునే అవకాశాలున్నాయి.

ఫిర్యాదులు

బల్దియాల్లో ఆయా ఫిర్యాదులు చేయదలిచిన వారు యాప్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఫిర్యాదుదారుడి పేరు, చరవాణి సంఖ్య, మెయిల్ ఐడీ తదితర (మిగతా 7లో)

పౌరసేవలు

నగర, పట్టణాల్లో వివిధ సమస్యలపై పౌరసేవల ద్వారా పరిష్కరించుకునే వీలుంది. నీటిసరఫరా, వీధి దీపాలు, చెత్త తొలగింపు, ఆస్తిపన్ను చెల్లింపుల్లో సమస్యలు తదితర అంశాలపై ఫిర్యాదు చేసే అవకాశం ఉంది.

విద్యుదాఘాతంతో రైతు మృతి


మృతుడు పూర్ణచంద్రరావు (పాతచిత్రం)

నాగన్‌పల్లి(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని నాగన్‌పల్లికి చెందిన రైతు పూర్ణచంద్ర రావు(48) విద్యుదాఘాతంతో మృతిచెందారు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. పూర్ణచంద్రరావు ఆదివారం తన పొలంలో పశుగ్రాసం కోస్తుండగా సర్వీసు విద్యుత్తు తీగలు చేతికి తగిలి అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికుల సమాచారం మేరకు బోధన్ రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ అఫ్సర్ తెలిపారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

కాలూర్ (ఇందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: నిజామాబాద్ మండలం కాలూర్ పంచాయతీ పరిధిలోని కాలేపల్లి క్యాంపునకు చెందిన అన్షుకుమారి(23) అనే వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆదివారం గ్రామీణ ఠాణా ఎస్‌హెచ్‌వో జగదీశ్ కథనం ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన అన్షు తన భర్త అజిత్‌తో కలిసి కాలెపల్లి క్యాంపులో నివాసం ఉంటూ పొలం పనులు చేసుకుంటున్నారు. వీరికి నాలుగేళ్ల క్రితం వివాహం కాగా సంతానం కలుగడంలేదని తపనతో అన్షు అనారోగ్యానికి గురై గత కొంతకాలంగా బాధపడుతుంది. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్థాపంతో ఆమె ఆదివారం భర్త ఇంట్లో లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అన్షు భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు.

8 నుంచి ఫొటోట్రేడ్ ఎక్స్‌పో


గోడప్రతుల విడుదల

ఖలీల్‌వాడి, న్యూస్‌టుడే: ఫొటో వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫొటో టేక్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 8 నుంచి 10వ తేదీ వరకు ఫొటోట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎక్స్ పో ఇన్‌ఛార్జి రాజు తెలిపారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్‌లో గల జలవిహార్‌లో ఎక్స్ పో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఫొటోగ్రఫీ రంగానికి చెందిన వీడియోగ్రాఫర్లు, ఆల్బమ్ డిజైనర్స్ అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎక్స్‌పో గోడప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ, వెంకటి, ఈశ్వర్, రాజేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏసియన్)

స్క్రీన్1: వివిపి-2 : 10.50, 7.35, 10.35(రాత్రి)
ఆనందోబ్రహ్మ : 1.30
అర్జున్‌రెడ్డి : 4.00

స్క్రీన్2: అర్జున్‌రెడ్డి : 10.20
వివేకం : 4.40
జయ జానకి నాయక : 1.40, 7.40
ఆనందోబ్రహ్మ : 10.30(రాత్రి)

స్కీన్3: అర్జున్‌రెడ్డి : 9.50, 1.20, 7.25, 10.45(రాత్రి)
నేనే రాజు నేనే మంత్రి : 4.35

నటరాజ్(ఏసియన్ ముక్తా)- నేనే రాజు నేనే మంత్రి : 11.15, 2.15, 6.15, 9.15(రాత్రి)

విజయ్- ఫిదా : 11.15, 2.15, 6.15, 9.15(రాత్రి)

లలితామహల్- జయ జానకి నాయక : 11.15, 2.15, 6.15, 9.15(రాత్రి)

దేవి - అర్జున్‌రెడ్డి : 11.15, 2.15, 6.15, 9.15(రాత్రి).

శ్రీదేవి- ఆనందోబ్రహ్మ : 11.15, 2.15, 6.15, 9.15(రాత్రి).

అశోక్- వివేకం : 11.15, 2.15, 6.15, 9.15(రాత్రి).


న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

ఉషాప్రసాద్‌లోని ఏబీసీ రెస్టారెంట్‌పై దాడి

★ గడువు ముగిసిన బ్రెడ్ గుర్తింపు ★ ఓ యువకుడి ఫిర్యాదుతో వెలుగులోకి..

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: నిజామాబాద్‌లోని ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్‌లో గల ఏబీసీ రెస్టారెంట్‌పై టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆదివారం దాడి నిర్వహించారు. గడువు తేదీ ముగిసిన బ్రెడ్‌ను గుర్తించటంతో పాటు చికెన్ మాంసం విడిగా ఉండటం బయట పడింది. ఓ యువకుడు టాస్క్‌ఫోర్స్ అధికారులకు ఫిర్యాదు చేయటంతో ఈ విషయం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ నగరానికి చెందిన ఓ యువకుడు తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సాయంత్రం ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్‌లో సినిమాకి వెళ్లాడు. విరామం సమయంలో ఏబీసీ రెస్టారెంట్‌లో స్నాక్స్‌తో పాటు లెగ్‌పీస్‌లు ఆర్డర్ చేశాడు. లెగ్ పీస్ దుర్వాసన రావటంతో రెస్టారెంట్ నిర్వాహకులను నిలదీశారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆదివారం ఉదయం టాస్క్‌ఫోర్స్ ఇన్‌ఛార్జిలు వెంకటేశ్వర్లు, రాఘవేందర్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఏబీసీ రెస్టారెంట్‌పై దాడి నిర్వహించారు. కిచెన్‌లో ఉంచిన నిల్వలను పరిశీలించారు. దీంట్లో భాగంగా ప్యాకులో ఉండాల్సిన చికెన్ మాంసం విడిగా ఉన్నట్లు బయటపడింది. దీనిపై అభ్యంతరం తెలిపిన అధికారులు శాంపిళ్లను సేకరించారు. అనంతరం బ్రెడ్ గడువు తేదీ ముగిసినా వాటితోనే స్నాక్స్ చేసి ఇస్తున్నట్లు గుర్తించారు. గడువు తేదీ 19వ తేదీతోనే ముగిసినా వాటినే వాడుతుండటం విస్మయానికి గురిచేసింది. వీటి శాంపిళ్లను కూడా సేకరించారు. ఇంకా కొన్ని లోసుగులను గుర్తించిన అధికారులు అన్నింటికి సంబంధించి శాంపిళ్లు తీసుకున్నారు. మరోవైపు తనకు జరిగిన మోసం మరొకరికి జరుగకుండా ఉండాలని బాధిత యువకుడు ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. తాము సేకరించిన శాంపిళ్లు ల్యాబ్‌కు పంపుతామని, నివేదిక అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు వెల్లడించారు.


ఏబీసీ కిచెన్‌లో పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు వెంకటేశ్వర్లు, రాఘవేందర్, నాగరాజు



గడువు తేదీ ముగిసిన బ్రెడ్

శ్రీరాంసాగర్ జలాశయంలోకి పెరిగిన వరద నీరు

పోచంపాడ్, (మెండోరా), న్యూస్‌టుడే: శ్రీరాంసాగర్ జలాశయంలోకి ఆదివారం వరద ఉద్ధృతి పెరిగినట్లు ప్రాజెక్టు డీఈ జగదీష్ తెలిపారు. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి 26 వేల క్యూసెక్కుల పైన ఇన్‌ఫ్లో వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా, ఆదివారం సాయంత్రానికి నీటిమట్టం 1069.50 అడుగులుగా ఉందన్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటినిల్వ 27.927 టీఎంసీలు, పూర్తిస్థాయి నీటి నిల్వ 90 టీఎంసీలు. గతేడాది ప్రాజెక్టులో ఇదే రోజు 1074.00 అడుగులు (37.379 టీఎంసీలు) నీరు ఉందని డీఈ చెప్పారు.



ముక్తేశ్వర్‌కు ఘన స్వాగతం


ముక్తేశ్వర్ దొండ్గేకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పాటిల్

నాందేడ్, న్యూస్‌టుడే: లోహ, కందార్ భాజపా ప్రముఖ నాయకుడు ముక్తేశ్వర పాటిల్ ఇటీవల శివసేన అధినేత ఉద్ధవ్ థాక్రే సమక్షంలో ఇటీవల పార్టీలో చేరారు. ముంబయి నుంచి ఆదివారం నాందేడ్ వచ్చిన ఆయనకు శివసేన నాయకులు, కార్యకర్తలు రైల్వే స్టేషన్‌లో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే హేమంత్ పాటిల్‌తో కలిసి ఛత్రపతి శివాజీ మహారాజ్, అంబేడ్కర్ విగ్రహాలకు పూల మాలలు వేశారు. ప్రభుత్వ విశ్రాంత భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్ధవ్ థాక్రే ఆధ్వర్యంలో కందార్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేద్దామని తెలిపారు.

ముగ్గురు నిందితుల బహిష్కరణ

నాందేడ్, న్యూస్‌టుడే: నగరంలో అల్లర్లు సృష్టిస్తూ, గుండా ప్రవృత్తి కలిగిన నిందితులు, నేర ప్రవృత్తితో సంబంధం ఉన్న ముగ్గురు నిందితులను జిల్లా బహిష్కరణ చేసినట్లు ఆదివారం పోలీసులు తెలిపారు. వినాయక నవరాత్రి, దసరా ఉత్సవాలతోపాటు కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తుండటంతో మహారాష్ట్ర చట్టం 56 ఏ, 57 ప్రకారం జిల్లాలోని కందార్ ఠాణా పరిధిలోని కుర్లాకు చెందిన రమేష్ గోమారే(44), రావుసాహెబ్ టెంపే (36), హద్‌గాంకు చెందిన అస్లాం (35)లను నాందేడ్, హింగొళి, పర్బని, లాతూర్ జిల్లాలో ఉండరాదని ఆదేశించారు. ఇప్పటి వరకు 18 మందిని జిల్లా బహిష్కరణ గురయ్యారని పేర్కొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నాందేడ్, న్యూస్‌టుడే: ధర్మాబాద్‌లోని ఉపాధ్యాయ కాలనీలోని పయానీర్ కంపని మేనేజర్ నితిన్ వస్మత్‌కర్ ఇంట్లో శనివారం రాత్రి చోరీ జరిగింది. ఆదివారం పోలీసుల కథనం ప్రకారం.... ఇంటికి వేసిన తాళాన్ని పగుల గొట్టిన దుండగులు ప్రవేశించి బీరువాలోని రూ3లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.3లక్షల నగదు చోరీ చేశారు. నితిన్ కుటుంబసభ్యులతో కలిసి ఔరంగాబాద్‌లోని బంధువుల ఇంటికి వెళ్లాడు. దొంగలు విలువైన వస్తువుల కోసం ఇంట్లో ఉన్న సామగ్రిని చిందరవందరంగా పారేశారు. సంఘటన స్థలాన్ని క్రైంబ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మల్లంవార్, ఎస్సై మల్హార్ సివర్‌కర్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



ఘనంగా అన్నబాహుసాటే జయంతి

నాందేడ్, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సాహిత్య సామ్రాట్ అన్న బాహుసాటే జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్‌శంకర్ రావు చవాన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని నగరమేయర్ శైలజా స్వామి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరేంద్ర సింగ్ గాడివాలే, డిప్యూటీ ఛైర్మన్ లలితా బోక్రే, ప్రమోద్ గారోడే, దర్శకుడు సంజయ్ లోండే తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేయర్ శైలజా స్వామి

నగరంలో లక్ష్మిపూజల సందడి

నాందేడ్, న్యూస్‌టుడే: నగరంలో గణపతి ఉత్సవాలు ప్రారంభం కాగా మంగళవారం మహారాష్ట్రలో మహాలక్ష్మిలను నెల కొల్వేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా మార్కెట్‌లోకి వరలక్ష్మి ప్రతిమల అమ్మకాలు జోరందుకున్నారు. నగరంలోని వజీరాబాద్, శ్రీనగర్, శివాజీనగర్‌తో పాటు చాలా ప్రాంతాల్లో దుకాణాలను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి ప్రతిమలను కొనుగోలు చేస్తున్నారు. మూడు రోజుల పాటు ప్రతి ఇంట్లో వరలక్ష్మి జరుగనున్నాయని పలువురు పేర్కొన్నారు.


అమ్మకాలకు సిద్ధంగా ఉన్న వరలక్ష్మి ప్రతిమలు

లెక్కలంటే భయం వద్దు

- పక్కా ప్రణాళికతో ముందుకు

విషయాల వారీగా బేరీజు ● ఈసారి కఠిన అంశాల్లో పురోగతికి కృషి

ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను తీర్చిదిద్దేక్రమంలో లోటుపాట్లను సవరించుకుంటోంది. గత విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో వచ్చిన అనుత్తీర్ణత శాతం ఈసారి పునరావృతం కాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటోంది. విద్యార్థులను విషయాల వారీగా బేరీజు వేసి ఏ అంశంలో వెనుకబడి ఉన్నారో అందులో భయం తొలిగేలా చర్యలు చేపట్టనుంది. జిల్లాలో గత ఏడాది 13,090 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాయగా వీరిలో 1456 మంది అనుత్తీర్ణులయ్యారు. ఎక్కువ భాగం గణితం, సామాన్య, ఆంగ్లంలో ఆశించిన మేర ఫలితాలు రాలేదు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ ఈ సారి ముందుగానే కసరత్తు ప్రారంభించింది.

న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

జిల్లాలో 302 ఉన్నత పాఠశాలలున్నాయి. జిమారుమూల మండలాల్లో తక్కువ శాతం ఫలితాలొచ్చాయి. ఇక్కడ విద్యార్థులను సక్రమంగా ప్రోత్సహించకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. ఏటా పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులు ఏదో ఒక విషయంలో అనుత్తీర్ణులవుతున్నారు. ఈ నేపథ్యంలో పదో తరగతి పరీక్షలపై భయాన్ని పోగొట్టేందుకు గణిత స్ఫూర్తి పేరిట చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఆయా పాఠశాలల్లో చైతన్య కార్యక్రమాలతో విద్యార్థుల్లో గణితంపై ఉన్న ఆందోళనను తొలగించేందుకు చర్యలు చేపడుతోంది. జిల్లా విద్యాశాఖ యంత్రాంగానికి తోడ్పాటునందిస్తోంది. గతంలో వచ్చిన ఫలితాల్లో చాలా మంది విద్యార్థులు గణితంలో ఉత్తీర్ణులు కాలేక పోయారు. ఈ సారి ఉత్తమ ఫలితాల సాధన దిశగా కొత్త జిల్లాల్లో పదిలో ప్రథమంగా నిలిపేందుకు ఎక్కువ ఉత్తీర్ణతశాతం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు.

గణితానికి తరగతులు పెంచాలని నివేదిక

- గణిత స్ఫూర్తిని నింపడానికి గణిత ప్రయోగశాలలు, ప్రాజెక్టులు, క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టనున్నారు.



- విద్యార్థుల సౌకర్యార్థం 8, 9, 10 తరగతులకు వారానికి 32 తరగతులు కేటాయించాలని ప్రతిపాదనలు పంపారు.
- సమయ సారిణి డిజిటల్ తరగతుల్లో చేర్చకుండా ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు కఠిన పాఠ్యాంశాలపై విద్యార్థులను సాధన చేయడానికి అవసరాలను తీర్చాలని నివేదించారు.
- విద్యార్థుల్లో గణిత స్ఫూర్తిని కలిగించడానికి అకడమిక్ కాలమానినిలో మార్పులకు శ్రీకారం చుట్టాలని ప్రతిపాదించారు.

కార్యక్రమాలివీ..

- పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించడానికి గణిత స్ఫూర్తి ఆధ్వర్యంలో ఈ ఏడాది అధిక శాతం ప్రతిభ పరీక్షలు నిర్వహించాలని యోచిస్తున్నారు.
- ఆయా జిల్లాలో పనిచేసే గణిత ఉపాధ్యాయులకు రీసోర్స్ పర్సన్‌లచే విషయ సామగ్రిని రూపొందించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది.
- గణిత స్ఫూర్తి కార్యక్రమాన్ని జిల్లాలో 70 పాఠశాలల్లో 302 ఉపాధ్యాయులు, 7612 మంది విద్యార్థులకు అమలు చేస్తున్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడానికి కృషి చేయాలని సంకల్పించారు.
- ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌కు దృశ్య మాధ్యమం ద్వారా విద్యార్థులకు పరీక్షల పట్ల భయాన్ని తొలగించేందుకు ప్రధాన దృష్టి కేంద్రీకరించారు.
- భౌతిక శాస్త్రం, ఆంగ్లం విషయాల్లో పట్టు సాధించేలా విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించనున్నారు.

వాట్సాప్ గ్రూపుల ద్వారా...



తెలంగాణ గణితఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 31 జిల్లాల్లో కార్యక్రమాలు చేపడుతోంది. కామారెడ్డి జిల్లాలోనూ గణిత స్ఫూర్తి పేరిట కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి మదన్‌మోహన్ చేతుల మీదుగా ప్రారంభించారు. గత విద్యాసంవత్సరం 13,090 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా వారిలో ఎక్కువ మంది 800 మంది గణితంలో అనుత్తీర్ణులయ్యారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో గణితంపై ఉన్న బెంగను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఫోరం ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటుచేసింది. గణిత సమస్యల సాధనకు వాట్సాప్ గ్రూపులున్నాయి. ఆంగ్లంలో భయాన్ని తొలగించేంద ఉపాధ్యాయులు ప్రత్యేక మెలకువలను అనుసరించనున్నారు. భౌతికశాస్త్రంపై పట్టు సాధించేలా చర్యలు చేపట్టనున్నారు.

విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపుతాం



- మదన్‌మోహన్, జిల్లా విద్యాశాఖాధికారి

విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కృషి చేస్తాం. గణిత ఫోరం ఆధ్వర్యంలో ప్రతిపాదించిన విధానాల అమలుకు విద్యాశాఖకు నివేదించాం. ఈ సారి పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి చర్యలు చేపట్టాం. దీనికి గణిత స్ఫూర్తి దోహదం చేస్తుందనే ఆశాభావంతో ఉన్నాం. ఇక ఆంగ్లం, భౌతిక శాస్త్రం ఇతర విషయాల్లో అనుత్తీర్ణత కాకుండా విద్యార్థులకు అవగాహన కల్పిస్తాం.

ప్రణాళికతోనే ఫలితాలు



- తాడ్వాయి శ్రీనివాస్, గణితఫోరం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు

గణిత స్ఫూర్తి పేరిట ఈ విద్యాసంవత్సరం కొత్త జిల్లాల్లో ఉత్తమ ఫలితాల సాధన దిశగా అడుగులు వేస్తున్నాం. కామారెడ్డి జిల్లాల్లో గణితంలో ఎక్కువ శాతం అనుత్తీర్ణులు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. గణితంలో భయపడే విద్యార్థుల్లో ఆందోళన తొలగించేందుకు కృషి చేస్తాం.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి: భాజపా

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీనారాయణ డిమాండు చేశారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని భాజపా 5వ జోన్ కమిటీ కార్యవర్గ సమావేశం జరిగింది. దీనికి యెండలతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా యెండల మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాల్సిన ప్రభుత్వం తమ ప్రభుత్వాన్ని కాపాడుకోవటం కోసమే మాట మార్చుతోందన్నారు. విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించే వరకు తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందన్నారు. పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర నాయకులు దృష్టి పెట్టారన్నారు. బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా కమిటీలు వేయటం జరిగిందన్నారు. ఈ కమిటీలు బలపడితే భాజపాకు తిరుగులేదన్నారు. రాష్ట్రంలో మరో ప్రత్యామ్నాయ శక్తిగా భాజపా ఎదుగనుందన్నారు. అనంతరం పలువురు భాజపాలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 5వ జోన్ అధ్యక్షుడు వీరేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జోన్ ఇన్‌ఛార్జి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు న్యాలం రాజు, నగర అధ్యక్షుడు యెండల సుధాకర్, రవికుమార్, సాయిరెడ్డి, స్వామియాదవ్, నాగరాజు, రంజిత్, మచల్ శ్రీనివాస్, మెగావత్ రవీందర్, శివ, కల్పన, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

17న కేంద్ర హోంమంత్రి రాక

సెప్టెంబరు 17న కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ జిల్లాకు వస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి తెలిపారు. విమోచనం దినం సందర్భంగా భాజపా ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసే బహిరంగ సభలో కూడా పాల్గొంటారని వెల్లడించారు. అదేవిధంగా సెప్టెంబరు 5న రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు. ఖిల్లా రఘునాథ ఆలయంలోని దాశరథి స్మారక కేంద్రంను సందర్శిస్తారని వెల్లడించారు.



సమావేశంలో మాట్లాడుతున్న యెండల, చిత్రంలో పల్లె గంగారెడ్డి తదితరులు



పవర్‌హౌజ్ వద్ద పాల్గొన్న టీఆర్ఎస్‌వీ కార్మిక నాయకులు

ఐక్యంగా ప్రచారం చేయాలి

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఐక్యంగా ప్రచారం చేయాలని తెలంగాణ విద్యుత్తు కార్మిక సంఘం నాయకులు శివాజీగణేష్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యుత్తు శాఖకు సంబంధించి చక్కని నిర్ణయం తీసుకొని 13,152 పోస్టులు మంజూరు చేసిన విషయం అందరికి తెలుసన్నారు. 21 సంవత్సరాలుగా బానిస బతుకులు బతికి అతి తక్కువ వేతనాలతో పనిచేసిన విద్యుత్తు కార్మికులకు వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. డివిజన్‌లోని కార్మికులు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పనిచేస్తూ టీఆర్ఎస్‌కే వీని గుర్తింపు సంఘంగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి తెరాస కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మీ అధ్యక్షత నిర్వహించారు. కార్యక్రమంలో గురుమూర్తి, రాజేందర్, ప్రభాకర్ రెడ్డి, బాపురెడ్డి, రాజేందర్, చంద్రవర్మ, సుధాకర్, శ్రీనివాస్, రాములు, ఉమేశ్, నవీన్‌కుమార్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలకు ప్రత్యేక కంట్రోల్ రూం

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో కమిషనరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూంని ఏర్పాటు చేసినట్లు సీపీ కార్తికేయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించేందుకు వీలుగా కంట్రోల్ రూంని ఏర్పాటు చేశామన్నారు. శాంతిభద్రతల పరంగా గాని ఇతర సమస్యలు ఏర్పడినా గాని కంట్రోల్ రూం ద్వారా తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకొస్తే సత్వరమే స్పందించి చర్యలు చేపడుతామన్నారు. ఇందుకోసం 9490618000 నంబరులో సంప్రదించాలని సూచించారు.

బోధన్

గోదావరి ఒడ్డున యజ్ఞం

కందకుర్తి(రెంజల్), న్యూస్‌టుడే: మండలంలోని కందకుర్తి గోదావరి ఒడ్డున ఆదివారం జిల్లా కేంద్రానికి చెందిన పలువురు యజ్ఞం నిర్వహించారు. లోకకల్యాణార్థం, వర్షాలు విస్తారంగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ యజ్ఞం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

మైశమ్మ ఆలయంలో పూజలు

మైలారం(నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: నస్రుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులోని మైశమ్మ ఆలయంలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు ఆలయ ప్రాంగణంలో వన భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు.



గోమాతకు పూజలు చేస్తున్న బ్రాహ్మణగల్లీవాసులు

గోమాతకు పూజలు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: మన సంస్కృతిలో ప్రత్యేక స్థానం పొందిన గోమాతను సంరక్షించాలన్న నినాదంతో సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఆదివారం గోమాతకు పూజలు చేశారు. ఈసారి గోసంరక్షణపై అవగాహన కల్పించడానికి మండపాన్ని గోశాలతో అలంకరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణగల్లీకి చెందిన మహిళలు గోవుకు పూజలు చేసి హారతి పట్టారు. బ్రాహ్మణ సమాజ్ అధ్యక్షుడు రాజు ఇనాందార్, కార్యదర్శి నరేష్‌చంద్ర, మండలి అధ్యక్షుడు వినోద్ పట్వారీ, ఉమేష్, మహేష్‌పాఠక్ తదితరులు పాల్గొన్నారు.

నయాబాదిలో అన్నదానం...

ఎడపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని నయాబాది కాలనీలో వినాయక మండపం వద్ద ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాలనీలోని 400 మందికి భోజనాలు వడ్డించారు. ప్రతినిధులు సుభాష్, సూర్యనారాయణ, మెర్సీ, రాజలింగం, మనోజ్, కృష్ణారావు తదితరులు ఉన్నారు.



మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్న సాయి భక్తులు

బడుల్లో మరుగుదొడ్లు శుభ్రం చేసిన భక్తులు

ఎడపల్లి: మండల కేంద్రంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల మరుగుదొడ్లను ఆదివారం సాయి భక్తులు శుభ్రం చేశారు. ఎడపల్లి సాయి ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో 20 మంది భక్తులు మరుగుదొడ్లను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. వారిని గ్రామస్థులు అభినందించారు.

నవీపేట సమాచారం

జన్నేపల్లి(నవీపేట గ్రామీణం): జన్నేపల్లితో పాటు అన్ని గ్రామాల్లోని గణేష్ మండపాలను పోలీసులు విధిగా తనిఖీ చేసి అక్కడ ఏర్పాటు చేసిన పోలీస్ పాయింట్ పుస్తకంలో తనిఖీ వివరాలు నమోదు చేయాలని ఎస్సై రవీంద్రనాయక్ సిబ్బందిని ఆదేశించారు.

రాంపూర్(నవీపేట గ్రామీణం): మండలంలో రాంపూర్ రైల్వేగేటు సమీపంలో అధ్వానంగా తయారైన రహదారికి మరమ్మతులు చేపట్టాలని వాహనచోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు.

రాంపూర్(నవీపేట గ్రామీణం): రాంపూర్ ఎస్సీకాలనీలో నిరుపయోగంగా ఉన్న నీటిట్యాంకును వినియోగంలోకి తీసుకువచ్చి నీటి సరఫరా చేయాలని కాలనీవాసులు డిమాండు చేస్తున్నారు.

మట్టయ్యఫారం(నవీపేట గ్రామీణం): నాగేపూర్ పరిధిలోని మట్టయ్యఫారం గ్రామ మూలమలుపు వద్ద ధ్వంసమైన కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

యంచ(నవీపేట గ్రామీణం): యంచ డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టు నుంచి యంచ గ్రామానికి సరఫరా చేస్తున్న నీటిని క్లోరినేషన్ చేయకుండానే విడుదల చేస్తున్నారని పలువురు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

సోయా రైతుల్లో కలవరం

ఏపుగా పెరిగి పూత రావట్లేదు ● కల్తీ విత్తనాల వల్లే అంటున్న రైతులు

సోయా పంటలో తొలిసారిగా కల్తీ విత్తనం రైతుల్లో కలకలం రేపుతోంది. ప్రభుత్వం 33 శాతం రాయితీపై అందించిన సోయా విత్తనాల మొక్కలు ఏపుగా పెరిగి, పూత, ఖాత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈఏట జిల్లా అంతటా ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లాలో 1.36 లక్షల ఎకరాల్లో సోయా సాగు కాగా రెంజల్ మండలంలోని బోర్గాం, తాడ్‌బిలోలి, నీలా, కందకుర్తి గ్రామాల్లో 8 వేల ఎకరాల్లో రైతులు సాగు చేశారు. నల్లరేగడి నేలలు ఈ పంటకు అనుకూలం. వర్షాధారంగా కేవలం వందరోజుల వ్యవధిలో పంట చేతికి వస్తుంది.

– న్యూస్‌టుడే, రెంజల్

ప్రభుత్వం జేఎస్ 335 అనేరకం విత్తనాన్ని 33 శాతం రాయితీపై జిల్లాలో 14 వేల క్వింటాళ్లు వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అందించింది. పంటలో కల్తీ విత్తనాల బెడద అధికమై మొక్కలు సాధారణ కంటే ఏపుగా పెరిగి ఎలాంటి పూత, ఖాత రావడం లేదని రైతులు చెబుతున్నారు. పంటలో కల్తీవిత్తన బెడద 20 నుంచి 30శాతం వరకు కన్పిస్తుండగా దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపనుందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పొగాకు లద్దెపురుగు పంటను ఆశించింది. ఎన్ని మందులు పిచికారి చేసినా పురుగు ఉద్ధృతి తగ్గకపోవడంతో దిగులు చెందుతున్న అన్నదాతకు కల్తీపంట మరింత తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. విత్తన పంపిణీ కంపెనీతో మాట్లాడాల్సిన వ్యవసాయశాఖ అధికారులు మాత్రం వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్లే ఈ సమస్య తలెత్తిందని చెబుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



బోర్గాం శివారులో కల్తీ విత్తనాలుగా పేర్కొంటున్న సోయా పంట

నాడు అధిక వర్షపాతం..

కిందటేడు పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అధిక వర్షపాతం రైతుల కొంప ముంచితే నేడు కల్తీవిత్తనం పట్టుకుందని అన్నదాత వాపోతున్నాడు.

తగ్గని పురుగు ఉద్ధృతి

ఈఏడాది పంటను ఆశించిన పొగాకు లద్దె పురుగు ఉద్ధృతి రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. రైతులు నాలుగైదు దఫాలుగా మందు పిచికారి చేసినా తగ్గడం లేదు. దీంతో పెట్టుబడి భారం పెరిగింది. ఓ వైపు పురుగు ఉద్ధృతి, మరో వైపు కల్తీవిత్తన బెడద రైతులను కుంగదీస్తోంది.

దిగుబడులు తగ్గడం ఖాయం



రాయితీపై ప్రభుత్వం ఇచ్చిన సోయా విత్తనంతో పదెకరాల్లో పంట సాగు చేశాను. పంటలో 20 శాతానికి పైగా మొక్కలు ఏపుగా పెరిగి పూత రాలేదు. దిగుబడులు తగ్గే అవకాశం ఉంది. ఎకరానికి రూ.10 వేల చొప్పున పెట్టుబడులు పెట్టాం. కిందటేడు అతివృష్టి కొంపముంచగా ఈసారి కల్తీ విత్తనాలు శాపంగా మారాయి. విత్తనాలు పంపిణీ చేసిన బాధ్యులపై వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలి. **- శ్రీనివాస్‌రెడ్డి, రైతు బోర్గాం**

వాతావరణ పరిస్థితుల ప్రభావమే

వాతావరణ పరిస్థితుల్లో చోటు చేసుకున్న మార్పు వల్లే అక్కడక్కడా పంటలో మొక్కలు ఏపుగా పెరిగాయి. ఇది కల్తీ విత్తనాల ప్రభావమని స్పష్టంగా చెప్పలేం. ఇప్పటికే తమకు విత్తనం సరఫరా చేసిన కంపెనీ వారికి విషయాన్ని వివరించాం. క్షేత్రస్థాయికి వచ్చి పంటను పరిశీలించాలని కోరాం. వారు వచ్చాక వాస్తవం తెలుస్తుంది.

- వాజిద్‌హుస్సేన్, జేడీఏ

హ్యూమన్ కేర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

ఎడపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఆదివారం నిజామాబాద్‌లోని హ్యూమన్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. సర్పంచి శంకర్‌నాయుడు శిబిరాన్ని ప్రారంభించగా మొత్తం 125 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. 36 రకాల పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందించారు. సంస్థ ప్రతినిధులు మోహన్, లలితకుమారి, ఉపసర్పంచి లాయక్ అలీ పాల్గొన్నారు.



ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచి శంకర్‌నాయుడు

యువకుల శ్రమదానం

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్‌లో భాగంగా స్థానిక మార్కండేయ మందిరంలో పద్మాశాలీ యువజన సంఘం ప్రతినిధులు, యువకులు ఆదివారం శ్రమదానం చేసి ఆలయ ఆవరణతో పాటు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త తొలగించారు. ఇంటి పరిసరాలతో పాటు ఆలయాలు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో స్వచ్ఛ మందిర్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంఘం ప్రతినిధి గుర్రపు రవి పేర్కొన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, శ్రీనివాస్, రవి, విద్యాసాగర్, రమేశ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



మార్కండేయ మందిరంలో శ్రమదానం చేస్తున్న యువకులు

కాంగ్రెస్ బూత్‌స్థాయి కమిటీల ఏర్పాటు

ఆచన్‌పల్లి, సంగం, మినార్‌పల్లి(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఆచన్‌పల్లి, శ్రీనివాసనగర్, బండారుపల్లి, కల్దుర్కి, సిద్దాపూర్, సంగం, మినార్‌పల్లి తదితర గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ బూత్‌కమిటీల నియామకం చేపట్టారు. ఎంపీపీ గంగాశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లె రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని మొత్తం 59 బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 14 మంది సభ్యులతో నియామకమైన సభ్యులకు ఆమోద పత్రాలు అందజేశారు. త్వరలో ఇంటింటి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సర్పంచి వీరభద్రరావు, ఎంపీటీసీ సభ్యుడు సురేందర్, అబ్బారెడ్డి, సాంబిరెడ్డి, సంజీవ్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణం: బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు గుణప్రసాద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బోధన్‌లో ఆదివారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బూత్‌స్థాయి కమిటీల నియామకంపై చర్చించి కమిటీలు నియమించారు. పార్టీని విస్తృత పరచడంలో పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కమిటీలన్నీ తమ పరిధిలోని సమస్యలను గుర్తించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆబిద్‌అలీ సేఠ్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్బగోని గంగాధర్‌గౌడ్, నాయకులు లింగారెడ్డి, పూజారి లింగం, రవీందర్‌రెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. కుర్నాపల్లి, మంగల్‌పాడ్, ఒడ్డాపల్లి, అంబం గ్రామాల్లో కమిటీల ఏర్పాటు పూర్తయినట్లు పార్టీ మండలాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్ తెలిపారు. రెండు రోజుల్లో అన్ని గ్రామల్లో ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య యాదవ్, లింగం, శ్రీనివాస్, సాయిలు, శేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఆచన్‌పల్లిలో నియామకపత్రం అందిస్తున్న ఎంపీపీ గంగాశంకర్



బోధన్‌లో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు



మంగల్‌పాడ్‌లో కమిటీలను ఏర్పాటు చేస్తున్న నాయకులు

బోధన్

ట్రాక్టర్ ట్రాలీ బోల్తా- ఇద్దరు పిల్లలకు గాయాలు

శివతండా(నవీపేట గ్రామీణం), న్యూస్‌టుడే: మొరం ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడగా ఇద్దరు పిల్లలకు గాయాలైన సంఘటన పోతంగల్ పరిధిలోని శివతండాలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో మూడు నెలల క్రితం సీసీ రహదారి నిర్మించి రోడ్డుకు ఇరువైపులా మొరం వేయకుండా గుత్తేదారు అలాగే వదిలేశారు. నిత్యం ఇబ్బందులు పడుతున్న స్థానికుడు పీర్యా ట్రాక్టర్ ట్రాలీలో మొరం తీసుకువచ్చి తన ఇంటి వద్ద ఉన్న సీసీ రోడ్డు పక్కన పోస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాలీ బోల్తా పడింది. సమీపంలో ఆడుకుంటున్న ఇద్దరు పిల్లలపై మొరం పడటంతో పాటు ట్రాలీ కొద్దిగా ఢీకొనడంతో నితేష్(9) తీవ్రంగా గాయపడగా, సోహం (3)కు స్వల్పంగా గాలయ్యాయి. కుటుంబీకులు హుటాహుటినా ఆస్పత్రికి తీసుకెళ్లారు. గుత్తేదారుడు రోడ్డు పక్కన ఇది వరకే మొరం పోసి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని తండావాసులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై రవీంద్రనాయక్ పేర్కొన్నారు.



భూమి పూజ చేస్తున్న నాయకులు

భగత్‌సింగ్ యువతకు ఆదర్శం

బోధన్, న్యూస్‌టుడే: భగత్‌సింగ్ దేశభక్తి యువతకు ఆదర్శమని సాలూర సహకార సంఘం అధ్యక్షుడు బుద్దె రాజేశ్వర్ అన్నారు. ఆదివారం ఆయన నాగన్‌పల్లి గ్రామంలోని యువసేన యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న భగత్‌సింగ్ విగ్రహానికి భూమి పూజ చేశారు. విగ్రహం ప్రతిష్ఠించాలనే ఆలోచన అభినందనీయమన్నారు. సర్పంచి శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షుడు నాగరాజు, రవి, సాయికుమార్ తదితరులు ఉన్నారు.



నృత్యప్రదర్శన చేస్తున్న బోధన్ విద్యార్థినులు

ఆంధ్రనాట్య సదస్సులో బోధన్ విద్యార్థినుల ప్రదర్శన

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రాజమండ్రిలో ఆదివారం నిర్వహించిన ఆంధ్రనాట్య సదస్సులో బోధన్‌కు చెందిన పలువురు విద్యార్థినులు నృత్య ప్రదర్శనలతో రాణించారు. బోధన్‌లోని శ్రీ నటరాజ నృత్య కళాక్షేత్రానికి చెందిన విద్యార్థినులు అంజన, హరిప్రియ, ప్రణతి, శ్రావ్య, అలేఖ్యలు నాట్యమయూరి రచ్చ నరేష్ ఆధ్వర్యంలో భరతనాట్య ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు, ఎంపీ మురళీమోహన్ చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు.

35 ఏళ్లుగా ఊరంతటికీ ఒకే గణనాథుడు

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆ గ్రామస్థులు అనాదిగా వస్తున్న ఆచారానికి నేటికీ కట్టుబడి ఉంటున్నారు. దశాబ్దాలుగా గ్రామంలో ఒకే ఒక్క గణపతి ప్రతిమను ఏర్పాటు చేస్తూ ఊరందరూ అక్కడే పూజలు నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వారే బోధన్ మండలం లంగ్డాపూర్‌లో గ్రామస్థులు. ఈ గ్రామ జనాభా 760 ఉండగా 125 కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రస్తుతం వినాయక చవితి పండగ వచ్చిందంటే పోటాపోటీగా వీధివీధికి గణపతి విగ్రహాన్ని నెలకొల్పుతున్నారు. లంగ్డాపూర్ గ్రామస్థులు మాత్రం పంతాలు, పట్టింపులకు పోకుండా పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద ఒకేఒక్క వినాయకున్ని కొలువుదీర్చి ఐక్యత చాటుకుంటున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను గ్రామంలో ఘనంగా నిర్వహిస్తుంటారు. నిమజ్జన శోభాయాత్రలోనూ కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా పాల్గొంటారు.



లంగ్డాపూర్‌లో కొలువుదీరిన ఏకైక గణనాథుడు

సార్వజనిక్ గణేష్ ఒక్కటే

35 ఏళ్లుగా గ్రామంలో వినాయకచవితి పండగ సందర్భంగా ఆచారాలకు అనుగుణంగా నడుచుకుంటూ సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఊరంతటికి కలిపి ఒకే వినాయకున్ని నెలకొల్పి పూజిస్తుంటాం. నవరాత్రి ఉత్సవాలను అందరం కలిసి ఘనంగా నిర్వహిస్తున్నాం. ఊరికి ఒక్క విగ్రహం ఏర్పాటు వల్ల పర్యావరణ పరిరక్షణతోపాటు ఉత్సవాలు కలిసికట్టుగా నిర్వహించేందుకు ఆస్కారం ఉంటుంది. ఎలాంటి గొడవలకు ఆస్కారం ఉండదు.

- గంగాశంకర్, ఎంపీపీ, బోధన్





శక్కర్‌నగర్ గణేష్ బావిని పరిశీలిస్తున్న అధికార బృందం

నిమజ్జన ఘాట్ల పరిశీలన

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్‌లో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయడంలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ మేరకు ఆదివారం గణేష్ నిమజ్జనం చేసే ఘాట్లను పరిశీలించారు. బోధన్, రాకాసిపేట్ ప్రాంతాలకు చెందిన వినాయకులను నిమజ్జనం చేసే పసుపువాగు నిమజ్జన ఘాట్‌ను మున్సిపల్ ఛైర్మన్ ఎల్లయ్య ఇంజినీర్లతో కలిసి సందర్శించారు. పసుపువాగు వద్దనే ఎక్కువ వినాయకులను నిమజ్జనం చేసే అవకాశం ఉండటంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. గతంలో చేసినట్లే ఎలాంటి అవరోధాలు లేకుండా నిమజ్జనం సాగేలా చూడాలన్నారు. వ్యర్థాలను తొలగించి పూర్తిగా కొత్త నీటితో నింపాలని సూచించారు. శక్కర్‌నగర్ గణేష్ బావి వద్ద సైతం సజావుగా ప్రక్రియ పూర్తవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట డీఈ శివానందం, భాజపా ఫ్లోర్ లీడర్ రామరాజు, కౌన్సిలర్ ధర్మపురి, ఏఈ శ్రీనివాస్, సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు హరికాంత్‌చారి, నాయకులు రాములు, శంకర్, స్వామి, మల్లేష్ తదితరులు ఉన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి

సాటాపూర్(రెంజల్), న్యూస్‌టుడే: వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేసి రాష్ట్రంలో భాజపాను అధికారంలోకి తేవాలని పార్టీ రాష్ట్ర నాయకులు కేశ్‌పల్లి ఆనంద్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగేందేమీ లేదన్నారు. రుణమాఫీ వడ్డీలకే సరిపోగా, మిషన్‌కాకతీయ, కాళేశ్వరం పనులు కమీషన్లకే సరిపోతున్నాయని ఎద్దేవా చేశారు. నిజాంసాగర్‌కు వరప్రదాయిని అయిన సింగూర్ ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు ఉండగా జిల్లా రైతాంగానికి ఇవ్వకుండా సీఎం తన సొంత జిల్లాకు తరలించుకు వెళ్లారని విమర్శించారు. ఫసల్ బీమా పథకంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన తెరాస ప్రభుత్వం రాష్ట్ర వాటా కింద ఎక్కడ పరిహారం చెల్లించాల్సి వస్తుందోనని అవగాహన కల్పించలేదని ఆరోపించారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 17న కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో భాజపా శ్రేణులు సభను విజయవంతం చేయాలని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే షకీల్‌అహ్మద్ ప్రోద్బలంతో ఓ వర్గానికి చెందిన వారు రెచ్చిపోతూ భాజపా కార్యకర్తలపై దాడులు నిర్వహిస్తుండగా వారిపై కేసులు నమోదు చేయాల్సిన పోలీసులు తాత్సారం చేస్తున్నారని పేర్కొన్నారు. పోలీసుల వైఖరి మారాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ బాధ్యులు న్యావనంది గోపాల్, జిల్లా నాయకులు శ్రీనివాస్, మండలాధ్యక్షుడు సంతోష్, నాయకులు నితిన్, సురేష్, రమేష్, యోగేష్, గంగారాజు, పోచయ్య తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర నాయకులు



కమలాపూర్‌లో విద్యుత్తు తీగలకు అల్లుకుపోతున్న మొక్క తీగలు

అల్లుకుపోతున్నాయ్.. ఆపండి

కమలాపూర్, గాంధీనగర్(నవీపేట గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రికలు, స్తంభాలు, తీగలకు అల్లుకుపోతున్న తీగమొక్కలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మండలంలోని కమలాపూర్ శివారులో పంట పొలాల వద్ద విద్యుత్తు తీగలకు తీగజాతి మొక్కలు అల్లుకుపోవడంతో అటుగా వెళ్లి వ్యవసాయ పనులు చేసుకునే రైతులు ఆందోళన చెందుతున్నారు. గాంధీనగర్‌లో నియంత్రిక, వీధిదీపం, విద్యుత్తు తీగల చుట్టూ ఏపుగా పైవరకు మొక్కలు ప్రమాదకరంగా పెరిగాయి. ఇటీవల ఫతేనగర్‌లో నియంత్రిక చుట్టూ పెరిగిన మొక్కలను తినేందుకు వెళ్లిన గొర్రె మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రమాదాల నివారణకు ట్రాన్స్‌కో అధికారులు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



గాంధీనగర్‌లో ప్రమాదకరంగా..

ఉప్పు సంతోష్ జన్మదిన వేడుకల్లో రక్తదానం

ఎడపల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ సామాజిక పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జానకంపేట వాసి ఉప్పు సంతోష్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలు గ్రామాలకు చెందిన 75 మంది యువకులు రక్తదానం చేశారు. వారికి సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సై ఆసిఫ్ రక్తదాతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీలు శ్రీనివాస్, సురేష్, పోశెట్టి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రెంజల్: రెంజల్‌లో ఆదివారం ఉప్పు సంతోష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహంలో మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో బాలలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

నవీపేట గ్రామీణం: తెలంగాణ సామాజిక పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ఉప్పు సంతోష్ జన్మదినం పురస్కరించుకుని సామాజిక సేవా సమితికి చెందిన 26 మంది యువకులు ఆదివారం నవీపేట ఆస్పత్రిలో రక్తదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఆస్పత్రికి వచ్చిన సంతోష్ పలువురు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లాలో రక్తం నిల్వల కొరత తీర్చేందుకు యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. జిల్లా కేంద్రంతోపాటు బోధన్ నియోజకవర్గంలో ఈ మేరకు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు.


బోధన్ పట్టణం: బోధన్ చక్రేశ్వర శివమందిర్‌లో ఆదివారం మున్నూరు కాపు పట్టణ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ సంఘం రాష్ట్ర నాయకుడు సంతోష్ జన్మదిన సందర్భంగా ఈ పూజలు చేశారు.



ఎడపల్లిలో రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న ఎస్సై ఆసిఫ్



రెంజల్‌లోని బాలుర వసతిగృహంలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



నవీపేట ఆస్పత్రిలో బాలింతకు పండ్లు అందజేస్తున్న ఉప్పు సంతోష్

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి: ఎమ్మార్పీఎస్

ఖలీల్‌వాడి(నిజామాబాద్), న్యూస్‌టుడే: మాదిగ, మాదిగ ఉపకులాల అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో నిరంకుశమైన దోపిడీ వ్యవస్థ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అత్యంత పెద్దకులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించారన్నారు. ఏ కులమైన పేదరికంలో ఉంటే ఆ కులాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నా అలా జరగడం లేదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే దళితులకు మూడు ఎకరాల భూమి అందజేస్తామని చెప్పినా ఇప్పటి వరకు పూర్తి కాలేదని వాపోయారు. అలాగే రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పినా హామీ నేరవేరడం లేదన్నారు. రూ. 30వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు వివిధ పథకాల పేరిట దారి మళ్లించారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొక్కెర భూమన్న, నాంపల్లి, చంద్రయ్య, తుకారాం, పోశెట్టి, బలరాం, విద్యాసాగర్, పోసాని, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాతున్న తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్

తెలంగాణ సమగ్రాభివృద్ధికి కృషి

శివాజీనగర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం టీమాస్ ఫోరం కృషి చేస్తుందని ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక(టీమాస్) ఫోరం జిల్లా సన్నాహక సమావేశాన్ని గౌతమి డిగ్రీ కళాశాలలో పెద్ది వెంకట్రాములు అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచీకరణ నేపథ్యంలో కేంద్రలో మోదీ పాలన, రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనలో తెలంగాణలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నీరుగారుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెరగకపోగా, అంతకంతకూ అప్రజాస్వామిక, ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్నాయన్నారు. ఈ పరిస్థితి నుంచి ప్రజల హక్కులను కాపాడాలంటే విడివిడి సంఘాలుగా పోరాడే కంటే ఐక్య వేదిక ద్వారా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సావెల్ గంగాధర్, వెంకట్, శరత్, అన్వర్ ఖాన్, సాజిద్, షాదుల్లా, హుస్సేన్, గోవర్ధన్, ఇస్మాయిల్, నర్సింలు, శంకర్‌గౌడ్, గోవర్ధన్‌చారి, తదితరులు పాల్గొన్నారు.



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

ఇన్‌చార్జి టెలికాం జీఎంగా సీఎస్ఎన్ మూర్తి

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: హైదరాబాద్ సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తున్న సీఎస్ఎన్ మూర్తికి నిజామాబాద్ టెలికాం జీఎం ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. పూర్తి స్థాయి జీఎం వచ్చేవరకు ఈయనే కొనసాగుతారు.

అటవీశాఖ ఉద్యోగ పరీక్షలకు ఉచిత శిక్షణ

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: అటవీశాఖలో బీట్, సెక్షన్, రేంజ్ ఆఫీసర్స్ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ ఇన్‌ఛార్జి విమలాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పట్టణాలకు చెందిన వారైతే వార్షిక ఆదాయం రూ. 2 లక్షలు మించరాదని, గ్రామీణ ప్రాంతాల వారైతే రూ.1.5 లక్షల ఆదాయం మించరాదన్నారు. ఇతర పూర్తి వివరాల కోసం 8639002255 నంబరుకు ఫోన్ చేయాలని కోరారు.

హోరాహోరీగా సాగిన హాకీ పోటీలు

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ స్మారకార్థం నిర్వహిస్తున్న ధ్యాన్‌చంద్ 6ఎ సైడ్ హాకీ టోర్నీలో భాగంగా ఆదివారం నగరంలోని డీఎస్ఏ మైదానంలో పోటీలు ప్రారంభమయ్యాయి. 16 మ్యాచ్‌లు జరగగా క్వార్టర్ ఫైనల్ పూల్ ఏలో ఖాల్సా యుత్ క్లబ్ నాందేడ్ విన్నర్‌గా, ఇందూర్ హాకీ అసోసియేషన్ రన్నర్‌గా నిలిచాయి. పూల్ బీలో సాయి హైదారాబాద్ విన్నర్, రన్నర్‌గా హుజురాబాద్ హాకీ క్లబ్‌లు గెలుపొందాయి. పూల్ సీలో రెడ్ బుల్ హాకీ క్లబ్ ఇతార్సి విన్నర్‌గా, రన్నర్‌గా ఆదిలాబాద్ నిలువగా, డీ లో జింఖానా ఎలెవన్ విన్నర్‌గా, డీహెచ్ఏ పర్బని రన్నరగా నిలిచిందని నిర్వాహకులు ముఖీం తెలిపారు. పోటీల అనంతరం క్యాంప్ ఫైర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారయణ, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు గడీల రాములు, ఇందూర్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు ముకీం ఖురేషీ, హరీష్‌కుమార్, కార్యదర్శి సంతోష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



హాకీ ఆడుతున్న పర్బని, హైదరాబాద్ జట్లు



ఆలయంలో బారులు తీరిన భక్తులు

లక్ష్మీనరసింహుడి ఆలయంలో భక్తుల సందడి

మాచారెడ్డి, న్యూస్‌టుడే: మాచారెడ్డి మండలం చుక్కాపూర్‌లోని లక్ష్మీనరసింహుడి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు రోజు కావడంతోనే ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ఈ సందర్భంగా భక్తులు తమ గండాలు బాపాలంటూ.. స్వామి వారికి గండ దీపాలు తీశారు. స్వామి వారికి పట్టెనామాలు, కోరమీసాలు, ముక్కు, కండ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నూతన దంపతులు అమ్మవారికి ఓడిబియ్యాలు పోసి ముడుపులు కట్టారు. సంతానం లేని మహిళలు అల్లుబండ పట్టి పరీక్షించుకున్నారు. ఆలయానికి వేలాదిగా భక్తులు రావడంతోనే స్వామి వారి దర్శనానికి బారులు తీరి వరుసలో వేచి చూడాల్సి వచ్చింది.

నిప్పంటించుకొని మహిళ మృతి

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని గోపాల్‌పేటకు చెందిన నాగంపల్లి సుమలత(26) ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ నర్సయ్య తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గోపాల్‌పేటకు చెందిన నాగంపల్లి గోపాల్‌కు తూప్రాన్ మండలం పర్కిబండ గ్రామానికి చెందిన సుమలతకు ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు చరణ్‌తేజ, అర్జున్ ఉన్నారు. కాగా ఆదివారం ఉదయం భార్యాభర్తల మధ్య గొడవ జరిగినట్లు స్థానికులు తెలిపారు. అనంతరం భర్త, అత్తామామలు ఎల్లయ్య, పోచమ్మలు పొలం పనులకు వెళ్లారు. ఇంట్లో ఎవరూలేని సమయంలో సుమలత తలుపులు పెట్టుకొని ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పటించుకొంది. మంటలు తాళలేక తలుపులు తెరచుకొని బయటకు వచ్చి కేకలు వేసి కింద పడిపోయింది. చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. కుటుంబ కలహాలతోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ కేసుకు సంబంధించి తమకు ఇంకా ఫిర్యాదు అందలేదని, మృతికి గల కారణాలు తెలియవని హెడ్‌కానిస్టేబుల్ పేర్కొన్నారు.



మృతురాలు సుమలత (దాచిన చిత్రం)

నేడు తెదేపా రాస్తారోకో

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: గతేడాది మంజీరవాగు ముంపులో నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని కోరుతూ సోమవారం తెదేపా ఆధ్వర్యంలో బాధిత రైతులతో కలిసి రాస్తారోకో చేపడుతున్నట్లు తెదేపా జిల్లా అధ్యక్షుడు సుభాష్‌రెడ్డి చెప్పారు. నాగిరెడ్డిపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని 11 గ్రామాలకు చెందిన 1802 మంది రైతులకు సంబంధించిన 2400 ఎకరాల పంట నీట మునిగి నష్టం జరిగిందన్నారు.

సులభం... వేగవంతం...

(మొదటిపేజీ తరువాయి) వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంది.

మీ ప్రాంత అధికారులు

స్థానికంగా అందుబాటులో ఉండే అధికారుల చరవాణి సంఖ్య, వారి పేర్లు తదితర వివరాలను పొందుపరచనున్నారు.

వివరాలివి

నిజామాబాద్	- 311152
కామారెడ్డి	- 80337
బోధన్	- 77573
ఆర్మూర్	- 77000

దరఖాస్తు పత్రాలు

భవన నిర్మాణ అనుమతులు, ట్రేడ్ లైసెన్స్‌లు, ఇతర సేవల నిమిత్తం దరఖాస్తు చేయడానికి ఈ యాప్ సౌలభ్యంగా ఉంటుంది. నిర్ణీత గడువులోగా స్పందించని యెడల పై అధికారులకు ఫిర్యాదు చేసే వెసులుబాటును కల్పించారు.

సలహాలు/సూచనలు

నగర, పట్టణాల అభివృద్ధిని కాంక్షించి అమూల్యమైన సలహాలు, సూచనలు అందించే అవకాశం ఉంది. ఈ యాప్ ద్వారా నగర, పురపాలికల సమగ్ర అభివృద్ధి విషయంలో విలువైన అభిప్రాయాలను పంచుకునే వీలుంది. ప్రకటనల వివరాలను తెలుసుకోవచ్చు. ప్రసార వార్తలను అప్‌లోడ్ చేసే వీలుంది. సిబ్బంది జాబితాను అందుబాటులో ఉంచనున్నారు.

మెరుగైన సేవలకు దోహదం

శ్రీను, ఆర్డీవో, ఇన్‌ఛార్జి కమిషనర్



సిటిజన్ యాప్ ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు వీలు కలుగుతోంది. నిర్ణీత గడువులోగా సేవలను పొందే అవకాశం ఉంది. పురపాలక శాఖ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.

సాదా.. సీదాగా లేవు..!

(మొదటిపేజీ తరువాయి) మళ్లీ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత అచరణలోకి తెచ్చారు. అయితే అమలులో సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తే అనేక మంది రైతులకు మొండిచేయి మిగిలింది. కాలానుగుణంగా భూముల ధరలు పెరగడం, అమ్మినవారు చనిపోవడం తదితర అనేక కారణాలు అడ్డంకిగా మారాయి. పలితంగా వచ్చిన దరఖాస్తుల్లో పాతికశాతం మాత్రమే పరిశీలన జరిగాయి.

సుధీర్ఘకాలంపాటు విచారణ:

1994 వరకు కొనసాగిన సాదాబైనామాకు ఉన్న చట్టబద్ధత తర్వాత కనుమరుగైంది. దీంతో గతేడాది జూన్ రెండో వారంలో సాదాబైనామాలను రెగ్యులర్ చేస్తామని సర్కారు ప్రకటించింది. బడుగు, బలహీనవర్గాల రైతులకు ఎకరానికి అయ్యే రిజిస్ట్రేషన్ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడించింది. అయితే తెలంగాణ ఆవిర్భావానికి ముందు 2014 జూన్ 2 వరకు జరిగిన లావాదేవీలకే సాదాబైనామాతో కొన్న భూములను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించింది. కానీ అందుకు తగ్గ కార్యాచరణలో వెనుకడుగు వేసింది. మొదట రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)తో క్షేత్రస్థాయిలో వెళ్లి సర్వే చేయిస్తామని ప్రకటించిన ప్రభుత్వం అచరణ సాధ్యం కాకపోవడంతో తహసీల్దార్లే వెళ్లి విచారణ చేయాలని ఆదేశించారు. మొదట్లోనే అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని ముందుగానే గుర్తించిన యంత్రాంగం ఆచితూచి అడుగులేసింది. అధికారులు ఊహించినదానికంటే ఎక్కువగానే దరఖాస్తులు కుప్పలు-తెప్పలుగా వచ్చి పడ్డాయి. ఆనర్వాత ఉన్నవాటిని ఏరేయడం, దరఖాస్తువారీగా పరిశీలించడం పెద్ద ప్రహసంగా మారింది. వీఆర్వోలు అతిగా జోక్యం చేసుకున్న కొన్ని చోట్ల మినహా దాదాపు అర్హులైన వారికే తుదిజాబితాలో చోటుకల్పించారు. అసైన్‌మెంటు భూములున్న చోట క్రమబద్ధీకరణకు అనేక దారులు వెదికారు. అయితే రెవెన్యూ పునః సర్వే కోసం సిద్ధమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం అప్పుడే కొత్త పాసుపుస్తకాలిస్తామని ప్రకటించడంతో సాదాబైనామాల పట్టాలకు అప్పటివరకు బ్రేక్ పడింది. ప్రస్తుతం జిల్లాలో 99.92 శాతం పరిశీలించిన దరఖాస్తులను ఆన్‌లైన్ పూర్తి చేశారు.

దరఖాస్తుల్లో తిరస్కరణకు కారణాలివే:

☛ ఇటీవల కొనుగోలు చేసిన భూములు కూడా ఉచిత రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉండడంతో దరఖాస్తు చేశారు. కొత్త కాగితాలు పాత సంతకాలున్నట్లు సృష్టించారు.

☛ పట్టణ పరిసరాల్లో భూముల విలువ పెరిగిన నేపథ్యంలో వారు కూడా ముందుకొచ్చారు.

☛ భూముల విలువలు పదింతలు పెరగడంతో అప్పుడు అమ్మిన వారు ఇప్పుడు సంతకానికి ముందుకు రాలేదు.

☛ తెలిసో, తెలియకనో అసైన్‌మెంటు, ఇనాం, భూదాన్, వక్ఫ్, సీలింగు, శిఖం భూములు కొన్నవారు కూడా అనేక మంది దరఖాస్తు చేసుకున్నారు.

☛ సన్న, చిన్నకారు రైతులు కాకుండా పెద్ద రైతులు కూడా ఈ అవకాశాన్ని వాడుకుందామని చూశారు.

☛ 2-5 ఎకరాల లోపు ఉన్న వారినే పరిగణలోకి తీసుకున్నారు. దీంతో అనేక మంది పరిగణలోకి రాలేదు.

☛ 1-బీలో ఉన్నవారికి నోటీసులు జారీ చేయడం, వారి పాసుపుస్తకాల నుంచి తొలగించడం, వారి వాంగ్మూలంను తీసుకోవడంలో అనేక ఇబ్బందులెదురయ్యాయి.

☛ కొనుగోలు చేసేప్పుడు సర్వే నంబర్లు సరిగా పొందుపరచలేదు. దీంతో అమ్మినది ఒక చోట, కబ్జా మరో చోట ఉండడం ఇబ్బందిగా మారింది. చాలా చోట్ల సర్వేనంబర్లతో సంబంధం లేకుండా స్థానికంగా పిలుచుకునే ఏరియా, ప్రాంతాన్ని కొనుగోలు కాగితాల్లో రాసి చూపించారు.

☛ భూములు ఆమ్మిన వారి చిరునామాలు సరిగా లేకపోవడంతో వారి వాంగ్మూలం దొరకక దరఖాస్తుల విచారణ నిలిచిపోయింది.

☛ మరికొన్ని చోట్ల ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు ఇక్కడ భూములు సాదాబైనామా ద్వారా కొనుగోలు చేశారు. ఉదాహరణకు స్థానికంగా లేని వ్యక్తులు రుద్రూర్ మండలంలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడం జరిగింది.

తుది దశలో సాదాబైనామాల ఆన్‌లైన్

.. ఎ. రవీందర్‌రెడ్డి, జిల్లా ఇంఛార్జి కలెక్టర్, నిజామాబాద్.



సాదాబైనామాల దరఖాస్తులు వచ్చిన దాంట్లో మార్గదర్శకాల ప్రకారమే విచారణకు తీసుకోవడం జరిగింది. వివాదస్పదభూముల జోలికి వెళ్లలేదు. దాదాపు పరిశీలనకు తీసుకున్న దరఖాస్తుల విచారణ పూర్తి చేశారు. ప్రస్తుతం ఆన్‌లైన్ జరుగుతోంది. 99 శాతానికి పైగా దాటింది. అర్హులైన రైతులు విత్తనాలు, ఎరువులు ఇతరత్రా అవసరాలకు తహసీల్దార్ ద్వారా తాత్కాలిక రికార్డు పొందవచ్చు. ప్రభుత్వం తీసుకున్న ఈనిర్ణయం వల్ల 16 వేల మంది వరకు లబ్ధి చేకూరుతోంది. కొత్త పాసుపుస్తకాల జారీని సర్కారు నిలిపేసింది. త్వరలో అన్ని హంగులతో, పకడ్బందీగా పట్టాలిచ్చేందుకు సిద్ధమవుతోంది. అప్పుడే సాదాబైనామాల లబ్ధిదారులు పట్టాలు పొందవచ్చు.

ప్రభుత్వం త్వరితగతిన పట్టాలివ్వాలి

.. జనగాం భూంరెడ్డి, రైతు, మోపాల్ గ్రామం.



సాదాబైనామాలకు సంబంధించి పరిశీలన పూర్తయిన దరఖాస్తులకు ప్రభుత్వం త్వరితగతిన పట్టాలివ్వాలి. పూర్తి హక్కులు కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుంది. ఇంకా భూములు ఎలాంటివో తెలియకుండా కొనుగోలు చేసి మోసపోయిన రైతులకు కూడా సర్కారు న్యాయం చేయాలి. నిరక్షరాస్యులైన రైతులకు పహాణీ, పట్టాల కష్టాలు తీరాలి.

సమన్వయ లోపం... పనులు అస్తవ్యస్తం...

(మొదటిపేజీ తరువాయి) ఆగిపోయాయి. నదిలో నీటి నిల్వ వచ్చే వేసవి వరకూ తగ్గిపోయే పరిస్థితి లేదు. ఈనేపథ్యంలో సుమారు ఏడు నెలల పాటు వంతెన నిర్మాణం ఆగిపోనుంది. మార్చి నెలాఖరు వరకూ పనులు మొదలు పెట్టేందుకు వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ లోపు అనుసంధాన రహదారి పనులు చేపట్టి పూర్తిచేయాల్సి ఉంది.

ఈ పనులు చేసేందుకు వీలుగా ఇప్పటి వరకూ భూసేకరణ ప్రక్రియ మొదలుకాలేదు. రహదారి నిర్మాణ పనులకు సంబంధించి 100 అడుగుల విస్తీర్ణంతో 11 కి.మీ మేర భూసేకరణ చేపట్టాల్సి ఉంది. రహదారి నిర్మాణానికి ఎంత భూమి అవసరం అన్నది తేల్చేందుకు సర్వే మాత్రం చేశారు. 11 కి.మీ మేర రహదారి వేసేందుకు 61.30 ఎకరాల భూమి రైతుల నుంచి సేకరించాల్సి ఉందని తేల్చారు. భూసేకరణకు వీలుగా ఇప్పటి వరకూ రెవెన్యూశాఖ ముసాయిదా సిద్ధం చేసి ప్రకటన జారీ చేయలేదు. ఈ వ్యవహారంలో రహదారులు, భవనాల శాఖ అధికారులకు, రెవెన్యూశాఖకు మధ్య సమన్వయం లేకపోవడం గొడ్డలిపెట్టులా మారింది. ర.భ శాఖ అధికారులు రెవెన్యూశాఖపై ఒత్తిడి చేసి భూసేకరణ ప్రక్రియలో కదలిక తీసుకువచ్చేలా చేయడంలో విఫలమవుతున్నారు.

మేల్కోకుంటే వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యే ఆస్కారం లేనట్టే

ప్రస్తుతం వంతెన నిర్మాణ ప్రాంతంలో ఎస్సారెస్పీ వెనుక జలాలు భారీగా ఉన్నాయి. నీటి మట్టం వేసవి ప్రారంభం వరకూ తగ్గే పరిస్థితి ఉండదని సాగునీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. పనుల పునఃప్రారంభానికి మార్చి ఆఖరు వరకూ గానీ ఏప్రిల్ మొదటి వారం వరకూ గానీ వేచిచూడాల్సి ఉంటుంది. నిర్ధారిత గడువు ఈ ఏడాది ఆగస్టు ఆఖరులోపు పనులు పూర్తయ్యే పరిస్థితి లేకపోవడంతో గడువు పెంచనున్నట్లు అధికారులు చెబుతున్నారు.



లోకేశ్వరం వైపు నిర్మించిన రహదారి

ఏప్రిల్ నుంచి వంతెన నిర్మాణపనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన జులై వరకూ అంటే నాలుగు నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ లోపు ముగియకుంటే మరో ముప్పు పొంచి ఉంది. మేడిగడ్డ నుంచి కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా ఎస్సారెస్పీకి రివర్స్ పంపింగు ద్వారా గోదావరి జలాల తరలింపు ప్రక్రియ పనులు ఎట్టి పరిస్థితుల్లో జూన్ నాటికి పూర్తి చేసి జులై నుంచి జలాశయంలో నీటి నింపితీరతామని ముఖ్యమంత్రి కేసీఆర్, సాగునీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు గట్టిగా చెబుతున్నారు. మేడిగడ్డ నుంచి నీటిని వరద కాలువ ద్వారా రోజుకు ఒక టీఎంసీ చొప్పున 60 రోజుల్లో 60 టీఎంసీల నీటిని ఎస్సారెస్పీలోకి తరలించే ప్రక్రియను జులై నుంచి మొదలవుతుందని వీరు పేర్కొన్నారు. ఇదే జరిగితే జులై నుంచి ఎస్సారెస్పీలో నీటి చేరిక మొదలై వంతెన ఉన్న ప్రాంతం జలమయం అవుతుంది. ఈ లోపు స్తంభాల నిర్మాణం పూర్తయి వీటి మధ్య సిమెంటు దిమ్మెలను అమర్చి రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారి నిర్మించి వంతెనను సిద్ధం చేయాల్సి ఉంది. సకాలంలో ఇలా చేయకుంటే మాత్రం వంతెన నిర్మాణ పనులు ఎప్పటికీ చేపట్టే పరిస్థితి ఉండదు. ఈ దిశగా ర.భ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమైతే అటు లోకేశ్వరం, ఇటు నందిపేట మండల వాసుల చిరకాల వాంఛ అయిన గోదావరి నదిపై వంతెన నిర్మాణం కలగానే మిగిలిపోయే ముప్పు పొంచి ఉంది. వంతెన పనులు పునఃప్రారంభమయ్యే లోపు కనీసం అనుసంధాన రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేసేలా అధికారులు అప్రమత్తం కావాల్సి ఉంది. లోకేశ్వరం మండలంలో భూసేకరణ పక్రియ ముగిసి రహదారి పూర్తి కావస్తున్న నేపథ్యంలో నందిపేట వైపు భూసేకరణ ముగించి సత్వరం రహదారి పనులను కొలిక్కి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.



అరుదుగా కనిపించే రకరకాల నాణేలు

సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి, గుంపులో గోవిందయ్యలా కాకుండా పదిమందిలో ఒకరిగా నిలవడానికి ఎంతోమంది ఎన్నోరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. కొంతమంది వ్యాపార, వాణిజ్య ఇతర రంగాలను ఎంచుకొని అందులో ఉన్నత శిఖరాలను చేరుకుంటుండగా.. మరికొంత మంది తమ అలవాట్లను, అభిరుచులనే అమలు పరుస్తూ విభిన్నంగా నిలుస్తున్నారు. ఇదే కోవలోకి చెందుతారు నిజామాబాద్ నగరానికి చెందిన రామ్మోహన్. చిన్నతనం నుంచి తనకున్న సరదా అలవాటునే అభిరుచిగా మార్చుకొని పాతికేళ్లుగా అమలుపరుస్తూ తన ప్రత్యేకత చాటుకుంటున్నారు.

నాణేలే నేస్తాలు

న్యూస్‌టుడే, మోపాల్

నగరంలోని గోల్‌హనుమాన్ ప్రాంతంలో వ్యాపారిగా కొనసాగుతున్న రామ్మోహన్‌కు చిన్నతనం నుంచి అరుదైన వస్తువులు సేకరించి భద్రంగా దాచడం అలవాటు. ఈ అభిరుచితోనే రకరకాల నాణేలు, కరెన్సీ నోట్లను సేకరించడం అలవాటయింది. మొదట్లో సరదాగా ప్రారంభించినప్పటికీ రానురాను వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టి సేకరించడం మొదలుపెట్టారు. తన బంధువులు, స్నేహితులు, చుట్టుపక్కల వారి వద్ద కనిపించే నాణేలను, కరెన్సీ నోట్లను నిశితంగా గమనించి విభిన్నంగా కనిపిస్తే వెంటనే సేకరించి దాచేవారు. ఇందుకోసం అవసరమైతే డబ్బులను సైతం వెచ్చించడానికి వెనకడుగు వేసేవారు కాదు. ఎక్కడైనా అరుదైన కరెన్సీ, నాణేం ఉందని తెలిస్తే అక్కడికి వెళ్లి వాటిని సేకరిస్తున్నారు. ఇలా పాతికేళ్లుగా దుబాయ్, సౌదీ, ఒమన్, సింగపూర్, కువైట్, మలేషియా, అమెరికా, ఇరాన్, పాకిస్థాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా, అఫ్గనిస్థాన్, ఖతర్ తదితర దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు వందకుపైగా సంపాదించారు. వీటితోపాటు మన దేశానికి చెందిన 1960 నుంచి 1990 మధ్య విడుదల చేసిన 5, 10, 100లకు చెందిన రకరకాల కరెన్సీ నోట్లను సొంతం చేసుకున్నారు.



సేకరించిన వివిధ దేశాల కరెన్సీలు

500కు పైగా అరుదైనవి..

రామ్మోహన్ వద్ద రకరకాల కరెన్సీనోట్లతో పాటు అత్యంత అరుదుగా కనిపించే దేశవిదేశాలకు చెందిన నాణేలు ఉన్నాయి. ముఖ్యంగా మన దేశంలో పూర్వకాలంలో చెల్లుబాటైన అర్ధనా, అనా, పైసా, రెండుపైసలు, మూడుపైసలు, ఐదు పైసలు వంటి అనేక నాణేలు కనిపిస్తాయి. 1940వ దశకం నుంచి ఇటీవల విడుదలైన నాణేల వరకు దాదాపు 500కుపైగా ఉన్నాయి. రాగి, వెండి, ఇత్తడితో చేసిన నాణేలు, కేవలం గుండ్రంగానే కాకుండా విభిన్న ఆకారాల్లో ఉండేవి ఇతని వద్ద చూడొచ్చు. విభిన్నంగా ఉండే ఐదు రకాల చారణాలు, 50 పైసలు, రూపాయి, ఐదు, పది రూపాయల నాణేలు లెక్కకు మించి ఉన్నాయి. నిజాం కాలం నాటి నాణేలతోపాటు దేశవిదేశాలకు సంబంధించినవి రామ్మోహన్ భద్రపరిచారు.

చాలా గర్వంగా అనిపిస్తుంది

చిన్నతనం నుంచి నాకున్న అలవాటునే అభిరుచిగా మార్చుకొని ఇంత పెద్దమొత్తంలో రకరకాల కరెన్సీలు, నాణేలను సేకరించాను. వీటిని చూసి అందరూ మెచ్చుకుంటుంటే గర్వంగా అనిపిస్తుంది. చిన్నతనంలో అమ్మానాన్నలు, ఇంటికొచ్చిన చుట్టాలు ఇచ్చిన పైసలను ఖర్చు చేయకుండా దాచేవాడిని. అదే అలవాటుగా మారి విభిన్నంగా నిలిపింది. ఇలాగే కొనసాగించి లిమ్కాబుక్ ఆఫ్ రికార్డులో చేరడానికి ప్రయత్నాలు చేస్తున్నాను.



- రామ్మోహన్



సాంబయ్య

సీఎంలు మెచ్చిన కమాండెంట్

■ ఏడుగురు ముఖ్యమంత్రులకు భద్రతాధికారిగా విధులు

■ 7వ బెటాలియన్ అధికారి సాంబయ్య విశిష్టత

న్యూస్‌టుడే, డిచ్‌పల్లి గ్రామీణం

ముఖ్యమంత్రికి భద్రతాధికారిగా పని చేయడమంటే ఆషామాషీ వ్యవహారం కాదు. గంటల కొద్దీ కదలకుండా నిలబడటం, చుట్టూ ఉన్న వారిపై నిఘా ఉంచడం, క్షణక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాల్సి ఉంటుంది. అత్యంత విశ్వసనీయత కలిగిన అధికారులకే ఈ బాధ్యతలు అప్పగిస్తుంటారు. అలాంటిది ఆయన ఏకంగా ఏడుగురు ముఖ్యమంత్రులకు భద్రతాధికారిగా వ్యవహరించారు. ఆయనే డిచ్‌పల్లి బెటాలియన్ కమాండెంట్ నిమ్మల వెంకట సాంబయ్య. ఇటీవల కమాండెంట్‌గా వచ్చిన ఆయన్ను 'న్యూస్‌టుడే' పలుకరించగా ఆయన జీవిత విశేషాలను పంచుకున్నారు.

ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో చేరి..

సాంబయ్య చదువు పూర్తి కాగానే 1984లో మొదటిసారిగా హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడా మొదటి బెటాలియన్‌లో రిజర్వు ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగంలో పనిచేశారు. ఇండియన్ పోలీసు మెడల్‌తోపాటు, ఎంఎస్‌ఈ- 4 పతకాలు, జీఎస్‌ఈ- 15, క్యాష్ అవార్డులు- 12, కమండెషన్స్- 3, ఉత్తమ సేవాపతకం పొందారు. అన్ ఆర్మ్‌డ్ కొంబాట్ కోర్సులో బంగారు పతకం సాధించారు. వాలీబాల్ క్రీడాకారుడిగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్రవాదులను గుర్తించేందుకు మూడేళ్లు పని చేశారు. బాంబులను నిర్వీర్యం చేయడంలో శిక్షణ పొందారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ గ్రూప్‌లో బేసిక్ ఫౌండేషన్ కోర్సు పూర్తి చేశారు.

1990 నుంచి మొదలు..

1990లో మొదటిసారిగా సీఎం మర్రి చెన్నారెడ్డి వద్ద అడ్వాన్స్ సెక్యూరిటీ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ముఖ్యమంత్రులుగా పనిచేసిన కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, చంద్రబాబునాయుడు, రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి వద్ద భద్రతాధికారిగా పని చేశారు. రాష్ట్రపతి, ప్రధాని, ఉన్నతస్థాయి అధికారులు వచ్చినప్పుడు సైతం భద్రతాధికారిగా పనిచేసిన అనుభవం ఉంది. అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు సైతం భద్రత నిర్వహించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సుకు వివిధ దేశాల నుంచి వచ్చిన వీవీఐపీలకు రక్షణ బాధ్యతలు సాంబయ్య నిర్వర్తించారు. ప్రస్తుతం డిచ్‌పల్లిలోని బెటాలియన్ కమాండెంట్‌గా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. బెటాలియన్‌లో హరితహారం సందర్భంగా వేల మొక్కలు నాటి అవార్డు సైతం పొందారు.

కుటుంబ నేపథ్యం

సాంబయ్య స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు. తండ్రి రత్తయ్య స్వాతంత్ర్య సమరయోధుడు. గ్రామంలో ఉన్న బ్రిటీష్‌కాలం నాటి సింగోడియన్ పాఠశాల, ఏఎస్ఎన్ కళాశాలల్లో చదువుకున్నారు. సతీమణి శ్రీలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె లలితాభవాని మెడిసిన్‌లో పీజీకి సిద్ధమవుతుండగా, చిన్న కూతురు తేజస్వి ఐపీఎస్ కావాలనే లక్ష్యంతో సివిల్స్‌కు సన్నద్ధమవుతున్నారు.







సాంబయ్యను అభినందిస్తున్న సీఎం కేసీఆర్ : మాజీ రాష్ట్రపతులు ప్రణబ్‌ముఖర్జీ, శంకర్‌దయాల్ శర్మలకు భద్రతాధికారిగా...

మీ పిల్లలు ఎందుకు ఆటలాడాలి ?



రేపు క్రీడా దినోత్సవం

ఉభయ జిల్లాలు క్రీడల్లో మిశ్రమ ఫలితాలను సాధిస్తున్నాయి. అంతర్జాతీయ వేదికలపై రాణిస్తున్న క్రీడాకారులున్న జిల్లాలో పదుల సంఖ్యలోనే జాతీయస్థాయిలో పేరు సంపాదించుకున్నారు. ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడానికి కారణమైన ధ్యాన్‌చంద్ ప్రాతినిధ్యం వహించిన హాకీ క్రీడలో జిల్లా నుంచి యెండల సౌందర్య అంతర్జాతీయ వేదికపై జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చారు. బాక్సింగ్‌లో నిఖత్ జరీనా రాణించారు. పర్వతారోహణలో మలావత్ పూర్ణ మెరుస్తున్నారు. నిజామాబాద్ గ్రామీణ, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల పరిధిలోని విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలున్నా కొరవడిన ప్రోత్సాహం, కుటుంబ ఆర్థిక పరిస్థితులతో చదువులకే పరిమితమవుతున్నారు. ఇక ప్రైవేటు విద్యా సంస్థలైతే తమ గుర్తింపు కోసం పిల్లలను క్రీడా మైదానాలకు దూరం చేస్తున్నాయి. క్రీడలతో గెలుపు, ఓటములు, పతకాలే కాదు, పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించడానికి 50 రకాలుగా దోహదం చేస్తాయి. తల్లిదండ్రులు వాటిని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - న్యూస్‌టుడే, బోధన్ పట్టణం

ఆత్మవిశ్వాసం పెరుగుతుంది	స్నేహభావం అలవరుస్తాయి	వ్యక్తిత్వం ఏర్పడుతుంది	స్వీయ గౌరవం పెరుగుతుంది	జ్ఞాపకశక్తి పెంపొందిస్తాయి
స్థూలకాయ సమస్య దూరం అవుతుంది	ఏకాగ్రత పెరుగుతుంది	మర్యాద నేర్పిస్తాయి	తార్కిక భావనలు పెరుగుతాయి	సృజనాత్మకంగా ఆలోచిస్తారు
ఆందోళన తగ్గిస్తాయి	ఒత్తిడి తగ్గేందుకు ఉపకరిస్తాయి	బుద్ధి మాంద్యాన్ని తగ్గిస్తాయి	జీవిత పాఠాలు నేర్పిస్తాయి	క్రీడా స్ఫూర్తిని అలవరుస్తాయి
తీరైన శరీరాకృతి లభిస్తుంది	మేధాశక్తి పెరుగుతుంది	లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించేలా చేస్తాయి	చదువు పరంగానూ రాణిస్తారు	అందరితో కలిసిమెలిసి ఉండగలరు
జీవితం అంటే తెలియజేస్తుంది	మెదడు పనితీరు మెరుగవుతుంది	నిద్రలేమి దూరమవుతుంది	వేగంగా నిర్ణయాలు తీసుకోగలరు	స్వతంత్ర నిర్ణయాధికారం అలవడుతుంది
ఎముకలు దృఢంగా అవుతాయి	కీళ్లు బలంగా మారతాయి	శరీర బరువును అదుపులో ఉంచుకోగలరు	శరీరంలో శక్తిస్థాయిల్ని పెంచుతాయి	అప్రమత్తత అలవాటు అవుతుంది
జీవితం విలువ పెంచుతాయి	పిల్లలకు విలువలు తెలుస్తాయి	అభిజ్ఞానం పెంపొందుతుంది	వైఖరులను ఏర్పరుస్తాయి	కండరాలు బలంగా మారతాయి
రక్త ప్రసరణ మెరుగుపడుతుంది	శారీరకంగా దృఢంగా ఉంటారు	బృందంగా పని చేయడం నేర్పుతాయి	నేర్చుకునే శక్తిని పెంచుతాయి	అలసట తొలగుతుంది
శ్వాస క్రియ మెరుగవుతుంది	వైఫల్యాలను ఎలా ఎదుర్కోవాలో నేర్చుకుంటారు	ప్రతి స్పందించడం నేర్పిస్తాయి	లక్ష్యాలను సాధించడంలో సాయపడతాయి	నైపుణ్యాలను పెంచుతాయి
రోగ నిరోధకశక్తి మెరుగ్గా ఉంటుంది	ఎలా విజయం సాధించాలో నేర్చుకుంటారు	ఓటములను ఎదుర్కొనే స్థిరత్వం వస్తుంది	గెలుపులోని ఆనందాన్ని ఆస్వాదించగలుగుతారు	సంతోషంగా, ఉల్లాసంగా ఉంటారు



ఆకాశాన్నంటే భవిష్యత్తు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త విజయకిషోర్

పిల్లలు శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ఇస్రో కృషి

■ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు

పల్లెసీమల్లో చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శాస్త్రసాంకేతిక అంశాలు, అంతరిక్షంపై అవగాహన కల్పించి వారు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ఇస్రో కొత్త ఒరవడికి నాంది పలికింది. అంతరిక్షంపై అవగాహన కల్పించి వారిలోని మేధస్సును పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు రూపకల్పన చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళిక తయారు చేసింది. అందులో భాగంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. – న్యూస్‌టుడే, ఎడపల్లి



హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఇస్రో)కు చెందిన యువ శాస్త్రవేత్తల బృందాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన ప్రదర్శనలు ఇచ్చేందుకు పంపారు. ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు దాసరి విజయ్ కిషోర్, నరేష్‌లు జిల్లాలోని పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు వచ్చారు. వారు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అంశాలు ఇవీ..

◆ ఉపగ్రహాలు, జీపీఎస్‌ల పనితీరు వివరించడం. ◆ ఉపగ్రహాలు పంపే ఛాయాచిత్రాలను చూపించడం ◆ జీపీఎస్ ఎలా పనిచేస్తుంది చెప్పడం ◆ భూమధ్యరేఖ ఎక్కడ ఉంటుంది వివరించడం.◆ అక్షాంశాలు, రేఖాంశాలను ఎలా కొలుస్తారు ◆ ఒక్కో దేశంలో సమయం వేర్వేరుగా ఎందుకు ఉంటుంది వంటివి చెబుతారు.

పేద విద్యార్థుల కోసం..

ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా పేద, మధ్యతరగతి విద్యార్థులే ఉంటారు. వారికి శాస్త్రసాంకేతికత గురించి తెలిపేందుకు, శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు, భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగేలా వారిలో స్ఫూర్తిని రగిలించేందుకు ఇస్రో తనవంతు బాధ్యతగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అంతరిక్షంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని ఇస్రోను అవుట్‌రీచ్ కేంద్రంగా తీర్చిదిద్ది విద్యార్థులకు పూర్తి శిక్షణ ఇచ్చేందుకు వారి కోసం 300 కంప్యూటర్లు ఏర్పాటు చేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. దీనికి ముందుగా విద్యార్థులకు దృశ్యశ్రవణ పద్ధతిలో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

చిన్నప్పటి నుంచే తెలుసుకోవాలి



విద్యార్థులకు అంతరిక్షంపై చిన్నప్పటి నుంచే అవగాహన పెరగాలి. దీని కోసమే తమను గ్రామాల్లోని పాఠశాలలకు పంపారు. విద్యార్థులు మేము చూపిస్తున్న చిత్రాలు చూసి బాగా నేర్చుకుంటున్నారు. చురుకైన ప్రశ్నలు వేస్తున్నారు. వారిలోని సృజనను వెలికి తీయడమే ఈ కార్యక్రమ లక్ష్యం.

- దాసరి విజయ్‌కిషోర్, శాస్త్రవేత్త

కొత్త విషయాలు తెలుసుకున్నాం



ఇస్రో శాస్త్రవేత్తలు కొత్తకొత్త విషయాలు చాలా చెప్పారు. అంతరిక్షం అంటే ఏమిటో తెలిసింది. జీపీఎస్ విధానం పనితీరుపై అవగాహన కలిగింది. తరచూ ఇలాంటి కార్యక్రమాలు చేపడితే మాకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

- అవినాష్‌గౌడ్, 10వ తరగతి విద్యార్థి

సామాజిక బాధ్యతగా..

ఇస్రో సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. విద్యార్థులకు అంతరిక్షంపై పూర్తి అవగాహన కల్పించేందుకే కృషి చేస్తున్నాం. ఇప్పటి తరం విద్యార్థులు ఎంతో చక్కగా నేర్చుకుంటున్నారు.



- నరేష్, శాస్త్రవేత్త

ఈ చిత్రంలో కనిపిస్తున్న భవనం లింగంపేట మండల పరిషత్ కార్యాలయం. లింగంపేట మండలంలో 16 పంచాయతీలున్నాయి. మొత్తం 7, 207 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు అందుతున్నాయి. మండలంలో 9శాతం మందికి బయోమెట్రిక్ విధానంతో సమస్యలు వస్తున్నాయి. వీరందరికీ ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శుల వేలిముద్రల ఆధారంతో పింఛన్లు అందిస్తున్నారు. పంచాయతీ విభాగంలో కార్యదర్శుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఒక్కో కార్యదర్శి సుమారు ఐదు నుంచి ఆరు గ్రామాలకు ఇన్‌ఛార్జులుగా వ్యవహరిస్తున్నారు. దీంతో పింఛన్ల పంపిణీ సమయంలో ఒక్కో కార్యదర్శి నాలుగైదు రోజుల వరకు తమ వేలిముద్రల అనుసంధానంతో గ్రామీణ ప్రజలకు పింఛన్ల పంపిణీ చేపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక సమయం కేటాయించే రోజున పింఛన్‌దారులందరూ పింఛన్లు పొందాలి. లేదంటే మరో నెల రోజుల వరకు పడిగాపులు వేచిచూడాల్సిందే మరి...



ఈ చిత్రంలో కనిపిస్తున్నవారు కృష్ణాజీవాడి గ్రామ పంచాయతీ వద్ద ఆసరా పింఛన్ కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు. తాడ్వాయి మండలంలో 8, 499 మంది లబ్ధిదారులకు ఆసరా, జీవనభృతి, పింఛన్లు అందుతున్నాయి. వారిలో 7, 996 మంది లబ్ధిదారులు బీపీయం కేంద్రాల ద్వారా ఆధార్ ఆధారిత పద్ధతిలో ప్రతీ నెల పింఛన్లు పొందుతున్నారు. మిగిలిన 503 మంది లబ్ధిదారులు ప్రతీ నెల పింఛన్లు పొందే విషయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. వీరందరికి నెలనెల వేలిముద్రలు సరిపోక పోవడంతో పంచాయతీ కార్యదర్శుల సహకారంతో పింఛన్లు అందజేయాల్సి వస్తోంది. ఎప్పటికప్పుడు లబ్ధిదారుల ఆధార్ సంఖ్యలో వచ్చే ఇబ్బందులను అధిగమిస్తున్నా మరిన్ని సందర్భాల్లో సాంకేతిక సమస్యలు తీవ్రమవుతున్నాయి. పింఛన్లు పొందే సమయంలో వేలిముద్రలు సరిపోని లబ్ధిదారులకు ఐరిస్ పరికరాలు ఏర్పాటు చేసి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకోవాలి లేదా బ్యాంకుల ద్వారా పింఛన్లు అందించే ఏర్పాటు చేయాలని వీరు కోరుతున్నారు.



ఆసరా ఇచ్చేవారేరీ...

● వృద్ధాప్యంలో అవస్థలు ● పింఛన్ల పంపిణీలో ఇబ్బందులు

● సమస్య పరిష్కారానికి వేడుకోలు

న్యూస్‌టుడే, తాడ్వాయి

ప్రభుత్వం ప్రతీ నెల కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఆసర పింఛన్లు, జీవనభృతి పింఛన్లను అందిస్తోంది. ప్రభుత్వం అందించే పింఛన్లు ప్రతీనెల సక్రమంగా పొందేందుకు మహిళలు, వృద్ధులు అష్టాకష్టాలు పడాల్సివస్తోంది. ప్రతీనెల పింఛన్ అందుతుందో లేదోనని పండుటాకులు, మహిళలు ఆశగా ఎదురుచూడాల్సి వస్తోంది. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో 36 ఉమ్మడి మండలాలున్నాయి. 3, 31, లక్షల మంది లబ్ధిదారులు ఆసరా పథకం ద్వారా పింఛన్లు పొందుతున్నారు. వీరికి నెలసరి రూ. 37. 45 కోట్ల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. వీరిలో ప్రతీ నెల బయోమెట్రిక్ విధానంతో వేలిముద్రలు సరిపోనివారు. 24, 556 మంది లబ్ధిదారులున్నారు. వారిలో 50శాతం వృద్ధులు కాగా మిగిలిన 50 మంది బీడీ కార్మికులే అధికంగా ఉన్నారు.. ఇటీవల ప్రభుత్వం ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు మరిన్ని పింఛన్లు మంజూరు చేయడంతో వీరి సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. 65 నుంచి 75 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు వేలిముద్రలు సరిపోకపోవంతో తీవ్రంగా మనో వేదనకు గురవుతున్నారు. మహిళల్లో సైతం ఆధార్‌లో సాంకేతిక లోపాల వల్ల, వేలిముద్రలు సరిపోకపోవడంతో ఇబ్బందులు అధిగమించాల్సి వస్తుంది. ఉమ్మడి జిల్లాలో 7.41 శాతం పింఛన్‌దారులు ప్రతీనెల బయోమెట్రిక్ విధానంతో వేలిముద్రలు అందక పంచాయతీ కార్యదర్శులతో పింఛన్లు పొందున్నారు.

ఉమ్మడిజిల్లాలో 24, 556వేల మంది లబ్ధిదారులు

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3.31,480 మంది ఆసరా పింఛన్ దారులున్నారు. గత జులై నెలలో ఆసరా పింఛన్లకు వేలిముద్రలు సరిపోని లబ్ధిదారులు 24,556 వేల మంది ఉన్నారు. సగటున 7.5 శాతం పింఛన్ దారులు ప్రతీనెల పింఛన్లు పొందడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. వారిలో సగానికిపైగా వృద్ధులు, వికలాంగులు కాగా మరో సగానికిపై బీడీ కార్మిక మహిళలు, ఒంటరి మహిళలు ఉన్నారు. చాలా మంది లబ్ధిదారులు ఇప్పటికి ఆధార్ కార్డులో ఉన్న సమస్యల వల్ల వేలిముద్రలు సరిపోవడం లేదు. ఆసరా పింఛన్ దారుల్లో వృద్ధులకు వేలిముద్రలు రాకపోవడంతో పింఛన్ వస్తుందో రాదోనని ఆందోళన చెందుతున్నారు. ప్రతీనెల పంచాయతీ కార్యదర్శుల రాకకోసం వేచి చూడాల్సిందే. కార్యదర్శి వచ్చిన పింఛన్లు ఇస్తారో లేదో తెలియని పరిస్థితిలో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

కామారెడ్డి జిల్లాలో 10.316 మంది...

కామారెడ్డి జిల్లాలో ఉమ్మడి మండలాలు 17 కాగా ప్రస్తుత మండలాలు 22 ఉన్నాయి. ప్రస్తుతం 1,32,616 మంది ఆసరా పింఛన్‌దారులున్నారు. వారిలో 10. 315 మంది లబ్ధిదారులు ప్రతీనెల పంచాయతీ కార్యాలయానికి వెళ్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వేలిముద్రల అనుసంధానంలో పింఛన్లు పొందున్నారు. జిల్లాలో అత్యధికంగా దోమకొండ మండలంలో 1125 మంది ఉన్నారు. జుక్కల్ మండలంలో 276 మంది లబ్ధిదారులు తక్కువగా ఉన్నారు. పింఛన్‌దారులకు ఆధార్‌లో ఉన్న సమస్యలను పరిష్కారించుకొవలని మండల పరిషత్ అధికారులు చెబుతున్న ఆసంఖ్య ఇప్పటికి తగ్గుముఖం పట్టడం లేదు.

నిజామాబాద్‌లో... 14, 240 మంది...

నిజామాబాద్ జిల్లాలో 19 ఉమ్మడి మండలాల ఆధ్వర్యంలో ప్రతీనెల 1,88,185 మంది పింఛన్లు పొందుతున్నారు. వారిలో 14, 240 మంది లబ్ధిదారులకు వేలిముద్రలు సరిపోవడం లేదు. జిల్లాలో అత్యధికంగా నందిపేట మండలంలో 1324 మంది లబ్ధిదారులు ఆసరా పింఛన్ల విషయంలో ఇబ్బందులు పడుతున్నారు. తక్కువగా 264 మంది వేల్పూరు మండలంలో ఉన్నారు.

వేలిముద్రలు రానివారికి ఐరిస్ పరికరాలు ఏర్పాటు చేయాలి

ఆధార్ నమోదు సమయంలో ప్రతీ ఒక్కరి వేలిముద్రల వివరాలతో పాటు ఐరిస్ వివరాలను సేకరించారు. ప్రభుత్వ పథకాలకు వేలిముద్రలు సరిపోనివారికి ఈ పరికరాలు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చాలి. కానీ ఎక్కడా ఈ పరికరాలు లేదు. దీంతో ఐరిస్ విధానం అమలు కావడం లేదు. ఇప్పటికైనా ఆసరా పింఛన్‌దారులు ఇబ్బందులను తొలగించడానికి ఈ పరికరాల ద్వారా పింఛన్లు అందించే ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగుతాయని ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. ఐరీస్ సమస్యలు పూర్తి కానిపక్షంలో వేలిముద్రలు సరిపోని లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా అందించే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

వేలిముద్రలు రావడం లేదు



వృద్ధాప్యంలో ఉన్న నాకు ప్రతీ నెల వేలిముద్రలు సరిపోవడం లేదు. ఆసరా పింఛన్ పొందాలంటే వేలిముద్రలు రావాలంటున్నారు. ప్రతీనెల పంచాయతీ కార్యదర్శి ద్వారా పింఛన్ పొందుతున్నాను. ఇది పొందాలంటే వేలిముద్రలు రావడం లేదు.. వయసు పైబడింది. వేలిముద్రల నవీకరణ కోసం మీ-సేవకు వెళ్లినా తిరిగి వేలిముద్రలు నమోదు కావడం లేదు. నాలాంటి వారికి ఇబ్బందులు లేకుండా ఆసరా పింఛన్లను పంపిణీ చేయాలి

- గడ్డం సాయన్న, కన్కల్

రెండు నెలలుగా పింఛన్ ఇవ్వడం లేదు



పింఛన్ కోసం వెళ్తే వేలిముద్రలు రావడం లేదంటున్నారు. పంచాయతీ కార్యదర్శి వద్దకు పింఛన్ కోసం వెళ్తే రెండు నెలలుగా పింఛన్ ఇవ్వడం లేదు. మలివయస్సులో వేలిముద్రల నమోదు కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వేలిముద్రలు రానివారి కోసం ప్రభుత్వం మరో విధంగా పింఛన్లు పంపిణీ చేయాలి. లేదా బ్యాంకు ఖాతాతో పింఛన్లు అందించేలా చూడాలి.

- చాకలి ఎల్లవ్వ

నవీకరణ చేయించుకోవాలి



ఉమ్మడి తాడ్వాయి మండలంలో 8, 499 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు వస్తున్నాయి. వారిలో 503 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు పొందే విషయంలో సాంకేతిక లోపాలతో సమస్యలు వస్తున్నాయి. వృద్ధాప్యంలో ఉన్నవారు కొందరైతే ఆధార్‌లో సాంకేతిక సమస్యలున్న మహిళలు ఉన్నారు. ఆధార్‌లో వేలిముద్రలు సక్రమంగా లేకపోవడంతో వేలిముద్రలు రాని లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శుల ద్వారా పింఛన్లు అందిస్తున్నాం. ప్రతీనెల ఆధార్ నవీకరణ చేయించుకుంటే వేలిముద్రలు వస్తామని లబ్ధిదారులకు చెబుతున్నాం. **- లక్ష్మి, ఎంపీడీవో, తాడ్వాయి**

వేముల సురేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి

వేల్పూర్, న్యూస్‌టుడే: అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం రైతుల శ్రేయస్సు కోసం తపించిన తెరాస రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు వేముల సురేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తానని మిషన్ భగీరథ ఉపాధ్యక్షుడు వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సురేందర్ రెడ్డి మృతి చెంది ఏడాది పూర్తయిన సందర్భంగా వేల్పూర్ క్రాస్ రోడ్డు జాతీయ రహదారి వద్ద ఆయన కాంస్య విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌రెడ్డి తండ్రి ఆశయాలను జ్ఞాపకం చేసుకొని ఉద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమంలో తెరాస శ్రేణులు, సురేందర్‌రెడ్డి అభిమానులు, రైతులు హాజరయ్యారు.


వేముల సురేందర్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రశాంత్‌రెడ్డి


సమావేశంలో ఆయా సంఘాల నాయకులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నిజామాబాద్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండు చేస్తూ తెలంగాణ టీచర్స్ ఐకాస జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1వ తేదీన నిరసన తెలపాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలపాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు నిరసనలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు బీరెల్లి కమలాకర్‌రావు, మోహన్‌రెడ్డి, టీటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, సతీశ్, ఎస్టీఎఫ్ రాష్ట్ర నాయకుడు కృపాల్‌సింగ్, జమీలుల్లా, మోహన్, సురేశ్, రామకృష్ణారెడ్డి, రాఘవేందర్, స్వామినాయక్, సాగర్, రమణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో పెరుగుతున్న నీటి ప్రవాహం

కందకుర్తి(రెంజల్): రెండ్రోజులుగా తగ్గుముఖం పట్టిన కందదుర్తి గోదావరి నది ప్రవాహం ఆదివారం ఉద్ధృతి పెరిగింది. ఎగువన మహారాష్ట్రలో వర్షాలు కురుస్తుండడంతో గోదావరిలో నీటి ప్రవాహం పెరుగుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదనీరు దిగువన ఉన్న శ్రీరాంసాగర్‌లోకి పరుగులు పెడుతోంది. శ్రీరాంసాగర్‌లో తగ్గుముఖం పట్టిన ఇన్‌ఫ్లో ఎగువ నుంచి వస్తున్న వరదనీటితో క్రమేపీ పెరుగుతుందని నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు.


కందకుర్తి వద్ద నీటి ఉద్ధృతి


కాలువల నుంచి లీకేజీతో వాగులోకి వెళుతున్న సాగునీరు

కోట్లు ఖర్చు.. పనులు తుస్సు

- నీరు విడుదల చేసినా చుక్క రాని దుస్థితి
- నిబంధనలకు విరుద్ధంగా ఎగువ రైతుల వినియోగం
- కాలువల్లో అక్రమంగా పైపుల ఏర్పాటు
- రూ.13 కోట్లతో చేసిన పనులు వృథా..
- మళ్లీ రూ.19 కోట్లు విడుదల చేసినా మొదలు కాని పనులు

న్యూస్‌టుడే, పిట్లం

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని నల్లవాగు డ్యాం ఎడమ కాలువ పరిధిలో ఉన్నా మార్డండ, తిమ్మానగర్ రైతుల సాగునీటికి అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఈ సంవత్సరం జూన్‌లో కురిసిన వర్షాలకు డ్యాంలోకి వచ్చిన నీటిని వారం రోజుల క్రితం విడుదల చేశారు. ఇంత వరకు తిమ్మానగర్ శివారులో చుక్క నీరు రాక కాలువలు వెలవెల పోతున్నాయి. రూ.13కోట్లతో చేసిన పనులు ఏ మాత్రం అక్కరకు వచ్చేలా లేవు. ఏ కాలువలోనూ నీరు పారేలా లేవు. ఆ నిధులన్నీ భోంచేసినా పట్టించుకున్న పాలకులు ఎవరూ లేరు. ఎగువ రైతులు ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా నీటిని వాడుకుంటూ దిగువకు వచ్చే నీటిని అడ్డుకుంటున్నారు. ఎడమ కాలువ పరిధిలో పిట్లం మండలంలోని రెండు గ్రామాలతో పాటు కల్హేర్ మండలంలోని బొక్కస్‌గాం, అంతర్గాం గ్రామాలు ఉన్నాయి. నాలుగు గ్రామాల పరిధిలో ఎడమ కాలువ ద్వార 1230 ఎకరాలకు సాగునీరు అందించాలి. నిబంధనలను ఎగువ ప్రాంత రైతులు ఉల్లంఘిస్తూ రబీలో మార్డండ, తిమ్మానగర్ వరకు సాగునీరు రాకుండా తూములను ధ్వంసం చేసి నీటిని అక్రమంగా వాడుకుంటున్నారు. కాలువలు కూడ సక్రమంగా లేక పోవడంతో సాగు నల్లవాగులోకి వృథాగా వెళుతుండడతో సాగు ప్రశ్నార్థకంగా మారింది. తూముల ధ్వంసం, కాలువల దుస్థితిపై ఫిర్యాదులు చేయాలన్నా అధికారులు సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉండడంతో పట్టించుకోవడం లేదు.


కల్హేర్ మండలంలో నల్వవాగు డ్యాం

రూ. 13 కోట్లు వృథా

కాలువల మరమ్మతుల కోసం అప్పటి ప్రభుత్వం 8 ఏళ్ల క్రితం రూ. 13 కోట్లు విడుదల చేసింది. అధికారుల పర్యవేక్షణ లోపంతో గుత్తేదారులు నాసిరకంగా పనులు చేయడంతో కాలువలు ఏడాది లోపే శిథిలావస్థకు చేరుకున్నాయి. కేవలం కాలువల లైనింగ్ పనులు మాత్రమే చేసి తూములను వదిలేయడంతో రైతులకు ఉపయోగం లేకుండా పోయింది. మరమ్మతుల సమయంలో ఎగువ రైతులు కాలువల్లో నిబంధనలకు విరుద్ధంగా కాలువల్లో పైపులు బిగించుకుని సాగునీటిని వాడుకున్నారు. కొందరు రైతులు కాలువల్లో నేరుగా మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడేస్తున్నారు. పిట్లం, కల్హేర్ మండలాలలోని రైతులకు చుక్కనీరు రాకుండా పోయింది.


1


2


3

1. తిమ్మానగర్ వద్ద నీరు లేక వాడిపోతున్న మొక్కజొన్న, 2. కాలువలో వేసిన పైపులు, 3. నార్యానాయక్, రైతు తిమ్మానగర్‌తండా

పూడికతో సమస్య

కాలువల్లో పేరుకు పోయిన పూడిక కూడ తీయకపోవడంతో కాలువలు ఆనవాళ్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో మళ్లీ గత ఏడాది రైతుల ఒత్తిడితో ప్రభుత్వం రూ.19కోట్లను విడుదల చేయడానికి అంగీకరించింది. ఇంకా పనులు మొదలు కాలేదు. డ్యాం సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉండటంతో అధికారులు అక్కడి శివారు వరకు మాత్రమే పూడిక తొలగించారు. మార్డండ, తిమ్మానగర్ పరిధిలో కాలువలు ధ్వంసమై లీకేజీలతో నీరంత వాగుల పాలవుతోంది. అంతర్గాం పరిధి వరకు నిండుగా ఉంటున్న కాలువలు కిలోమీటరు లోపు మార్డండ వరకు వచ్చే వరకు చుక్క నీరు కనిపించడం లేదు. నల్లవాగుపై ఆధారంతో పంటలు సాగు చేస్తున్న రైతులకు సరయిన సమయంలో వర్షాలు కురవక, నల్లవాగు నీరు అందక అల్లాడుతున్నారు. మొక్కజొన్న వాడిపోతుండగా వరికి నీరు లేక ఎండిపోయే స్థితికి చేరుకుంటున్నాయి.

ప్రతీసారి నిరాశే



నల్లవాగు డ్యాం ఎడమ కాలువలు సరిగా లేకపోవడంతో ప్రతీసారి తిమ్మానగర్ రైతులకు నిరాశే మిగులుతోంది. డ్యాంలో నీరున్నా ఇక్కడి రైతులకు ఉపయోగ పడటం లేదు. రూ. కోట్లు ఖర్చు చేసి కాలువలు ఆధునికీకరించినా నాణ్యతా లోపంతో శిథిలమయ్యాయి. సంగారెడ్డి జిల్లా పరిధిలోని కాలువల్లో పూడిక తొలగించిన అధికారులు పిట్లం మండలంలో పూడిక, పిచ్చిమొక్కలు తొలగించకపోవడంతో కాలువల ఆనవాళ్లు కోల్పోతున్నాయి.

- నార్యానాయక్, తిమ్మానగర్‌తండా

చుక్క నీరు రావడం లేదు



నల్లవాగు నీరు వదిలినా తిమ్మానగర్‌తండా, గ్రామ శివారులోకి చుక్కనీరు రావడం లేదు. కాలువలు ఎక్కడివక్కడ ధ్వంసమవడంతో నీరంతా వృథాగా వాగులోకి వెళ్లిపోతుంది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.

- మల్లేశం, తిమ్మానగర్

ఇష్టారాజ్యంగా నీటి వినియోగం



ఎగువ రైతులు ఇష్టారాజ్యంగా నీటిని వినియోగిస్తుండడంతో దిగువ ఉన్న రైతులకు సాగునీరు అందకుండా పోతోంది. గతంలో కాలువలను ఆధునికీకరించిన సమయంలో అక్కడి రైతులు అధికారులతో కుమ్మక్కై కాలువల్లో పైపులను ఏర్పాటు చేసుకున్నారు. దీన్ని అడ్డుకునే వారు లేక పోవడంతో మార్డండ, తిమ్మానగర్ రైతులకు సాగునీటి సమస్య ఎదురవుతోంది.

- లక్ష్మణ్‌నాయక్, తిమ్మానగర్‌తండా

కాలువలు శిథిలమై నీరంతా వృథా



గతంలో ఆధునికీకరించిన కాలువలు శిథిలమయ్యాయి. కాలువలకు గండిపడి నీరంత వృథాగా వాగులోకి వెళ్లిపోతోంది. మార్డండకు కిలోమీటరు దూరంలో నిండుగా ఉన్న కాలువలు దాటగానే చుక్క నీరు రావడం లేదు. కాలువలు ధ్వంసం కావడం, సైఫాన్లు కూలిపోవడం నీరు పొలాలకు చేరడం లేదు.

- సాయిలు, మార్డండ

అందరికి సాగునీరు అందిస్తాం

నిబంధనల ప్రకారం డ్యాం ఎడమ కాలువ పరిధిలో ఉన్న రైతులందరికి సాగునీరు అందిస్తాం. కాలువల్లో పూడికను అంతర్గాం వరకు తొలగించాం. సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటిని వదలడంతో పూడిక తొలగించడానికి ఆటంకం ఏర్పడింది. నీటిని నిలిపి వేసిన తరువాత పూడిక తొలగిస్తాం. కాలువల ధ్వంసం, అక్రమంగా నీటి వినియోగం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాం. కాలువల ఆధునికీకరణకు ప్రభుత్వం రూ. 19 కోట్లు మంజూరు చేసింది. ఈసారి ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా కాలువలను ఆధునికీకరిస్తాం.

- రవి, ఏఈఈ, నల్లవాగు డ్యాం

హోరాహోరీగా ఖోఖో పోటీలు

నిజాంసాగర్, న్యూస్‌టుడే: నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రాంతీయ స్థాయి ఖోఖో పోటీలు ఆదివారం హోరాహోరీగా సాగాయి. 54 జట్లు పాల్గొన్నాయి. బాలికల, బాలుర జట్లు అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో పోటీలు కొనసాగుతున్నాయి. సోమవారం ఈ జట్ల మధ్య తుదిపోరు ఉంటుంది.

▲ అండర్-14 బాలుర విభాగంలో బీజాపూర్-కరీంనగర్, అండర్-14 బాలికల విభాగంలో బీజాపూర్-కరీనంగర్ తలపడనున్నాయి.

▲ అండర్-17 బాలుర విభాగంలో బీజాపూర్ విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. కరీంనగర్ క్లస్టర్ రన్నర్‌గా నిలిచింది.

▲ అండర్-17 బాలికల విభాగంలో మండియా-కరీంనగర్ పోటీ పడనున్నాయి.

▲ అండర్-19 బాలుర విభాగంలో బీజాపూర్-కరీంనగర్, అండర్-19 బాలికల విభాగలో బీజాపూర్-కరీంనగర్ బరిలో ఉన్నాయి. పోటీలు ఎంతో రసవత్తరంగా సాగుతుండడంతో విద్యార్థుల సందడి నెలకొంది.


పోటీలో కరీంనగర్ - శిమోగా క్లస్టర్ల విద్యార్థినులు


పోటీలను తిలకిస్తున్న విద్యార్థులు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మొక్కజొన్న గణపతి

నిజామాబాద్ శివారులోని ముబారక్‌నగర్‌లోని గోవర్ధన్ అనే వ్యక్తి ఇంట్లో వినాయకచవితి రోజు మొక్కజొన్నలు తీసుకురాగా గణపతి ఆకారంలో ఒక మొక్కజొన్న పొత్తు కనబడింది. దీంతో వినాయకచవితి రోజు స్వయంగా మా ఇంటికి వినాయకుడు వచ్చాడని భావించి ఇలా గణపతి విగ్రహం పక్కన మొక్కజొన్న పొత్తును పెట్టి పూజిస్తున్నారు.

క్లిక్... క్లిక్

– ఈనాడు, నిజామాబాద్



ప్రతిభ



TENTH Mathematics

Polynomials

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}y - 2$

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = −3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $= \frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle $= \frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 − 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle = 12 − 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహ్‌సిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25


13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు

★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.

★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.

★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా



ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.

★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?
1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



✪ దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.

✪ వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.

✪ 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	

హాయ్ బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.




1



2

ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!

కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.



మన దేశంలో ఐదు, పది వేల నోట్లు ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.



గ్రాఫిక్: పార్థు

మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!


- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దేవరు?

a



b



c



నవ్వుల జల్లులు!

టీచర్: రామూ! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: **ఒకే ప్రశ్న:** 5.62 గ్రాములు **చిలిపి ప్రశ్న:** 'ముద్ర' **చెప్పుకోండి చూద్దాం:** 1. నోయిడా 2. ముంబయి **అది ఎవరు:** a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1

డాక్టర్ శీనూనాయక్‌కు 'సేవారత్న' అవార్డు

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో 17 సంవత్సరాలుగా దంత వైద్యుడిగా పని చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకుగాను 'సేవారత్న' అవార్డు అందుకున్నారు. మొబైల్ దంత వైద్యశాల వాహనం ఏర్పాటు చేసి గ్రామాలు, ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులు, పేద వారికి ఉచితంగా దంతవైద్యం చేస్తున్నారు. దీనికి తోడు ఇటీవల 'దయగల గోడ' అనే కొత్త ఆలోచనతో పేదలకు కావాల్సిన వస్తువులు సేకరించడం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలోనే ఇటీవల జెండా పండగ సందర్భంగా జిల్లా కలెక్టర్, మంత్రి పోచారం చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మదర్ థెరిసా ఫౌండేషన్ ద్వారా తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్య చేతుల మీదుగా 'సేవారత్న' అవార్డు అందుకున్నారు.



సేవారత్న అవార్డు అందుకున్న డాక్టర్ శీనూనాయక్

హజారే శ్రీనివాస్‌కు తెలంగాణ రత్న అవార్డు

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: 'అర్పిత' సాహిత్య, సాంస్కృతిక, స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవంలో భాగంగా ప్రతి ఏడాది రాష్ట్రస్థాయిలో అందించే 'తెలంగాణ రత్న' అవార్డుకు ఈసారి నిజామాబాద్‌కు చెందిన హజారే శ్రీనివాస్(ప్రభుత్వ ఉపాధ్యాయుడు)ని ఎంపిక చేశారు. ఈ అవార్డు అక్టోబరు 30న విశాఖపట్నంలోని మద్దిలపాలెం వద్ద ఉన్న కళాభారతి ఆడిటోరియంలో అందజేస్తారు. విద్యారంగంలో చేసిన సేవలను గుర్తించి తనకు ఈ అవార్డు ప్రకటించారని శ్రీనివాస్ తెలిపారు.



అవార్డు సాధించిన హజారే శ్రీనివాస్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్–అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూందీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: ఛోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO: **ఉదయం:** 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు
1. పొద్దుతిరుగుడు సాగు వివరాలు
2. దేశీ ఆవుజాతి 'సాహివాల్' విశిష్టత
3. నర్సరీ చెరువుల్లో చిరు చేపపిల్లల పెంపకం
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. మొక్కుబడిగా భూసార పరీక్షలు- ఉమ్మడి నల్గొండలో ఇంకా ఏర్పాటవని మినీ కేంద్రాలు
2. టిష్యూకల్చర్ అరటి సాగుతో లాభాలు- హర్షం వ్యక్తం చేస్తున్న ఉమ్మడి ఓరుగల్లు రైతులు
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ

ప్రస్తుతం పత్తి 50నుంచి 65రోజుల దశలో ఉంది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గులాబి రంగు పురుగు (రెక్కల పురుగు) ఉనికిని గమనించటం జరిగింది. ఈ పురుగు గత రెండు సంవత్సరాలుగా బీటీ పత్తినికూడా ఆశించి నష్టపరుస్తోంది. కాబట్టి ఈ పురుగు ఉధృతిని తెలుసుకొని సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి పురుగులను నివారించాల్సిన అవసరం ఉందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

గులాబిరంగు పురుగు: తల్లి పురుగులు లేత ఆకుల అడుగు భాగాన, లేత కొమ్మల పైన, పూమొగ్గల పైన, లేత కాయల పైన, రక్షక పత్రాల పైన గుడ్లను గుంపులుగా లేదా విడివిడిగా పెడతాయి. ఈ గుడ్ల నుంచి బయటకు వచ్చిన కంటికి కనిపించని చిన్న లార్వాలు పూమొగ్గ లోనికి తొలుచుకుపోయి లోపల పదార్థం తిని వాటిని గుడ్డిపూలుగా మార్చుతాయి. పురుగు కాయ లోనే ఉండి గింజలను తినటం ద్వారా దూది రంగు, నాణ్యత పూర్తిగా దెబ్బ తింటాయి. పురుగు లార్వా దశ మొత్తం కాయలోనే గడపటం వల్ల కాయ పగిలిన తర్వాత మాత్రమే నష్టాన్ని గుర్తించగలం. ఈ పురుగు నష్టాన్ని గుర్తించటానికి పొలం లోని గుడ్డి పూలను, కాయలను తెరిచి లోపలి భాగాన్ని చూస్తే లోపల గులాబిరంగు గొంగళి పురుగును గమనించవచ్చు.



పత్తిని ఆశించిన గులాబి రంగు పురుగులు

చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు: పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలను అమర్చి బుట్టలో వరుసగా మూడు రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు పడటం గమనించితే లేదా 10 శాతం గుడ్డిపూలు గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకుంటే పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చు. పురుగు నష్టపరిమితి స్థాయి దాటిన వెంటనే 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. అవసరమయితే క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారీ చేయాలి. పంట కాలంలో ఒకటి రెండుసార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్స్ మందులైన సైఫర్‌మెత్రిన్ 25 శాతం 1 మి.లీ లేదా లామ్డాసైహాలోత్రిన్ 5 శాతం 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. పంట మార్పిడి పద్ధతిని ప్రతి రెండు మూడేళ్లకోసారి విధిగా పాటించాలి. తక్కువ కాలపరిమితి గల రకాలను ఎంపిక చేసుకొని సకాలంలో విత్తుకోవటం ద్వారా గులాబిరంగు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చు. పత్తి పంట దగ్గర్లో బెండ పంట లేకుండా చూసుకోవాలి. గట్ల మీద, చుట్టూ కలుపు మొక్కలు లేకుండా తీసెయ్యాలి. నీటి వసతి ఉన్నప్పటికీ పత్తిని ఏడు నెలలకు మించి సాగు పొడిగించ కూడదు. నీటి వసతి ఉన్న చోట రెండో పంటగా ఇతర ఆరుతడి పంటలను సాగు చేయటం ఉత్తమం. పత్తి మోళ్లను చేలో నిల్వ చేయకూడదు.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

అపరాలలో పల్లాకు తెగులు

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుంది.



పల్లాకు తెగులు సోకిన పైరు

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలకపాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు. పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

పశువుల బీమాపై ధీమా

పాడి రైతులకు బీమా ప్రీమియం చెల్లింపులో తీపికబురు అందింది. గతంలో బీమా చెల్లించే విషయంలో కేంద్ర ప్రభుత్వమే 50 శాతం వాటా చెల్లించేది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతుగా 30 శాతం ప్రీమియం చెల్లింపునకు ముందుకొచ్చింది. దీంతో మొత్తం ప్రీమియంలో 80 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తుండగా రైతులు కేవలం 20 శాతం మాత్రమే చెల్లించవలసి ఉంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.



కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం వాటా

రైతులు 20 శాతం చెల్లిస్తే చాలు

న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

జిల్లాలో 1,28,250 ఆవులు, ఎద్దులున్నాయి. అలాగే 2,18,885 గేదెలున్నాయి. సుమారు 3. 50 లక్షల పశువులకు సంబంధించి ప్రకృతి వైపరీత్యాలు, అనుకొని ప్రమాదాలతో చనిపోతే రైతుకు స్వాంతన కలిగించేందుకు సర్కారు బీమా పథకంను అందుబాటులో ఉంచింది. అయితే ఇదివరకు కేవలం కేంద్ర ప్రభుత్వమే 50 శాతం ప్రీమియంలో రాయితీ భరించేంది. అయితే ఈసారి తెలంగాణ సర్కారు తన వాటా మరో 30 శాతం రాయితీని ఇస్తున్నట్లు ప్రకటించారు. దీంతో రైతులు కేవలం 20 శాతం ప్రీమియం కడితే చాలు బీమా పొందవచ్చు. కరవు కష్టాలతో ఆల్లాడుతున్న పాడిరైతులకు ఇది శుభవార్తేనని చెప్పాలి.

విలువ ఆధారంగా బీమా

స్థానిక పశువైద్యాధికారుల పర్యవేక్షణలో ఈ బీమా కడితే ఎలాంటి ప్రయోజనాలుంటాయనేది ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పశువుల విలువ ఆధారంగా బీమాను లెక్క కడతారు. తదనుగుణంగానే ప్రీమియం, బీమా పరిహారం చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. బీమా చెల్లించిన 15 రోజుల్లో పశువు మరణిస్తే దానికి బీమా వర్తించదని ఉత్తర్వులో నిబంధన విధించారు. ప్రమాదం, వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాల ద్వారా మరణించిన వాటికే బీమా వర్తిస్తుంది. అయితే బీమా ప్రీమియం చెల్లించిన ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా సంబంధిత పశువైద్యాధికారి సమక్షంలో వేయవలసి ఉంటుంది. ఇటీవల పాముకాటు, విద్యుదాఘాతం, పిడుగుపాటు, సీజనల్ వ్యాధుల వల్ల అనేకంగా పశువులు మరణిస్తున్నాయి. ఇలాంటి ప్రమాదాలతో రైతులు తమ జీవనోపాధులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మునిగిపోతున్నారు. ఇటువంటి బీమా పథకాలు అందుబాటులో ఉంటే ధీమాగా ఉండవచ్చని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి.

ప్రీమియం చెల్లింపు ఇలా

పశువు విలువ	చెల్లించవలసిన ప్రీమియం (ఏడాదికి)
రూ. 10 వేలు	రూ. 35
రూ. 20 వేలు	రూ. 71
రూ. 30 వేలు	రూ. 106
రూ. 40 వేలు	రూ. 142
రూ. 50 వేలు	రూ. 177

ట్యాగ్ తప్పనిసరిగా వేయించాలి

- భరత్, సహాయసంచాలకులు, జిల్లా పశుసంవర్ధకశాఖ

పాడి రైతులకు కొత్త బీమా పాలసీ అందుబాటులోకి వచ్చింది. రైతులు కేవలం 20 శాతం ప్రీమియం చెల్లిస్తే సంబంధిత పశువుకు పరిహారం పొందవచ్చు. అనేక కారణాలతో పశువులు మృత్యువాత పడుతున్నాయి. ముఖ్యంగా ప్రమాదవశాత్తు మరణాలు సంభవించినప్పుడు ఈ బీమా ఎంతో ఉపయోగపడుతుంది. అయితే రైతులు బీమా ప్రీమియం చెల్లించిన పశువులకు ట్యాగ్ తప్పనిసరిగా వేయించాలి. ఒకవేళ అది ఊడిపోయిన వెంటనే లిఖితపూర్వకంగా ఒక దరఖాస్తు ఇచ్చి మళ్లీ కొత్త ట్యాగ్ వేయించుకుంటేనే పరిహారం అందుతుంది. అలాగే పదేళ్లకు పైబడి, 5 ఈతలకు ఎక్కువైతే పరిగణలోకి తీసుకోబడదు. ఏడాది ప్రీమియం నుంచి మూడేళ్ల ప్రీమియం కూడా తీసుకుంటారు. జిల్లాలో దీనిపై సిబ్బందికి అవగహన కల్పిస్తున్నాం. గోపాలమిత్రల సాయంతో ప్రతి రైతుకు బీమా అందుబాటులో ఉండేలా చైతన్యం చేస్తాం.



సమావేశమైన వీఆర్వోలు, వీఆర్ఏలు

అర్హులైన వారికి పదోన్నతులు ఇవ్వాలి

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: నేరుగా నియామకం అయిన అర్హులైన వీఆర్వోలు, వీఆర్ఏలందరికీ పదోన్నతులు కల్పించాలని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్వో, వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవినాయక్ డిమాండు చేశారు. ఆదివారం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డైరెక్ట్ రిక్రూట్ వీఆర్వో, వీఆర్ఏలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో సమావేశమయ్యారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీనియర్ అసిస్టెంట్ పదోన్నతుల్లో ఉన్న 60:40 నిష్పత్తిని తొలగించాలన్నారు. సిబ్బంది సంఖ్య ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలన్నారు. అదనపు క్లస్టర్ బాధ్యతలు చూసుకుంటున్న వారికి అలవెన్సులు ఇవ్వటంతో పాటు మీ-సేవా ధ్రువపత్రాల పరిశీలన కింద డబ్బులు ఇవ్వాలని డిమాండు చేశారు. వీఆర్ఏలకు వేతన స్థిరీకరణ చేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్న వీఆర్వో పోస్టుల్లో వీఆర్ఏలతో భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నరాజు, ఉపాధ్యక్షుడు రవీందర్, నిజామాబాద్, మెదక్ జిల్లా అధ్యక్షుడు గంగాధర్, నరేష్, వీఆర్ఏల అధ్యక్షుడు ఈశ్వర్, చెన్నారెడ్డి, దీపక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో రక్తదానం

ఒకేరోజు ముందుకొచ్చిన 156 మంది

నిజామాబాద్ వైద్యవిభాగం, న్యూస్‌టుడే: సామాజిక కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సామాజిక పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ఉప్పు సంతోష్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరంలో 156 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన రక్తదాన శిబిరం రాత్రి ఏడుగంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. తరచూ రక్తం కొరత, రక్తం లేక మృత్యువాత పడడం, నిరుపేదలు రక్తం దొరక్క ప్రాణాలు వదలడం వంటి అనేక సంఘటనలు దృష్టిలో ఉంచుకొని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఒకేరోజు నిజామాబాద్ రెడ్‌క్రాస్ రక్తనిధితో పాటు బోధన్, ఎడపల్లిలో సైతం రక్తదాన శిబిరాలు ఏర్పటు చేసి అక్కడ కూడా 100 మందికి పైచిలుకు యువకులు ముదుకొచ్చి రక్తదానం చేశారని తెలిపారు. గతంలో పుట్టినరోజుల సందర్భంగా ఒకేరోజు 123 మంది రక్తదానం చేశారని, ప్రస్తుతం 156 మంది యువకులు ఇందులో పాలుపంచుకున్నారని పేర్కొన్నారు. సేకరించిన రక్తం నెలరోజుల వరకు సరిపోతుందని, అవసరమైతే బోధన్, ఆర్మూర్ ప్రాంతాల వారికి ఇక్కడి నుంచే సరఫరా చేసేందుకు ఉపయోగిస్తామని రెడ్‌క్రాస్ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బుస్స ఆంజనేయులు, తోట రాజశేఖర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



రెడ్‌క్రాస్ రక్తనిధిలో రక్తదానం చేస్తున్న యువకులు